ఇరాన్‌తో యుద్ధంలో ఇరాక్ దెబ్బతింటూ వచ్చిందని వార్తలు తెలుపుతూనే ఉన్నాయి. చివరికి ఇరాక్ వారు తాము కాలుపుల విరమణ చేస్తున్నామని ప్రకటించారు. ఒటమిలో కూడా వారికి మర్యాద దక్కటంలేదు ఇరాన్ ప్రతినిధులు వీరి కాలుపుల విరమణ ప్రకటనకి ఎక్కువ విలువ ఇవ్వటంలేదు. ఇస్రాయిల్ ప్రస్తుతం లెబనాన్ మీద చేస్తున్న యుద్ధాన్ని సాకుగా చెప్పి యుద్ధం ఆపుదామని ఇరాక్ చేసిన సూచనని ఇరాన్ లెక్కచెయ్యటం లేదు. కొంతకాలంక్రింద ఇరాక్ నెలకొల్పిన అణుశక్తి కేంద్రాలని ఇస్రాయిల్ వారు నాశనం చేశారు. అరబ్బు దేశాలకి నాయకత్వం వహించాలన్న తాపత్రయం ఇరాక్, ఈజిప్టులకి రెండిటికి ఉన్నట్లు రాజకీయ వ్యాఖ్యాతలు చెబుతున్నారు ఈజిప్టు బలహీనతలు క్రమంగా బయటపడిపోవటమే కాకుండా కి. శే. సాదత్ పాలనలో ఆ దేశం అమెరికా ఉపగ్రహం అన్న పేరునే సంపాదించుకుంది. ఇరాక్ ఒకప్పుడు కి శే. జాన్ ఫాస్టర్ డల్లెస్ స్థాపించిన సైనిక ఒడంబడికలో చేరింది కాని, ఇప్పుడు వామపక్షం వారని చెప్పుకునే వారి పాలనలో ఉంది ఈ దేశంలో షియాల సంఖ్య ఎక్కువ. వారిని అల్పసంఖ్యాకులైన సున్నీలు పాలిస్తున్నట్లు చెప్పబడుతూ ఉంటుంది. ఇంతే కాకుండా ఇరాక్ ప్రభుత్వం వారు కుర్డ్ తెగకి చెందినవారిని అణచివెయ్యటానికి ప్రయత్నిస్తున్నారు. చమురు లేదా పెట్రోలు సంపద లేకపోతే ఇరాక్ పాలకులు ఇంతకాలం కూడా నెగ్గుకురాలేకపోయేవారు సాంఘిక న్యాయంగా వర్ణింపబడేది పశ్చిమ ఆసియా దేశాలలో (ఇస్రాయిల్ మినహా) చాలా తక్కువ. ఇక్కడ అనాదిగా నిరంకుశ పరిపాలన కొనసాగుతూ వస్తోంది ఇరాక్‌ని ఏలినవారు చాలామంది హత్య చెయ్యబడ్డారు. పాశ్చాత్యదేశాలకి వ్యతిరేకంగా జరిగే ప్రచారంలో ఈ ప్రాంతానికి చెందిన నియంతలు కొందరు పాలుగొని వార్తలలో తమ పేరు వినపడేట్లు చూసుకొనగలుగుతున్నారు కాని, వీరు తమబోటివారికి చెయ్యగలిగింది చాలా తక్కువ. ద్వేషాలని రెచ్చగొట్టటం, హింసా మార్గాన్ని అనుసరించటం వీరి ప్రత్యేకతలు. ఇరాక్ అధ్యక్షుడు శ్రీ సద్దాం హుస్సేయిన్‌కి తగిన ప్రత్యర్థి అయాతొల్లాఖొమెయినీ అనిపిస్తుంది.

గోధుమ దిగుమతి?

ఈసారి భారతదేశంలో 137వేలక్షల టన్నుల గోధుమ పండి ఉంటుందని అందరూ వెయ్యబడింది. ఇది మంచి పంటేనని అందరూ ఒప్పుకుంటున్నారు కాని, వానలు ఎక్కువగా కురవటంచేత గోధుమ నాణ్యత అంత బాగా ఉండదని నిపుణులు భయపడుతున్నారుట. సేకరణ కూడా అంత సంతృప్తికరంగా ఉండదని అధికారులు అనుకుంటున్నారని తెలుస్తోంది. దినంతటిని పట్టి భారతదేశం రాబోయే 2, 3 నెలలలో విదేశాలవద్ద 20 లక్షల టన్నుల గోధుమ కొనటానికి ప్రయత్నిస్తుందని అంతరాతీయ గోధుమ వ్యాపారుల వర్గాల వారు ఊహిస్తున్నారుట. కెనడావారు ప్రస్తుతానికి రెండులక్షల టన్నులకి మించి ఇవ్వలేమని అన్నట్లు ఒక వార్త వివరిస్తోంది. ఆస్ట్రేలియా వారు నవంబరు తరువాత ఏమైనా చెప్పగలమన్నారుట అర్జెంటీనా బాగా ధాన్యం ఎగుమతి చేస్తుంది కాని, ఆ దేశం బ్రిటన్‌తో యుద్ధంలో మునిగిఉంది. పోయిన ఏడాది ఇదే కాలంలో భారత దేశం అమెరికా సంయుక్తరాష్ట్రాలవద్ద 13 లక్షల టన్నుల గోధుమ కొన్నది. ఆస్ట్రేలియావారు పోయిన ఏడాది భారతదేశానికి 7లక్షల 50 వేల టన్నులు అమ్మారు. ప్రస్తుతం గోధుమ వెలలు టన్నుకు 149 నుంచి 171 (అమెరికా) డాలరుల దాకా ఉన్నాయిట. ఇవి తక్కువ వెలల కిందనే లెక్క అని ధాన్యం వ్యాపారులు అంటున్నారుట. పరిశ్రమల విషయంలో ప్రపంచంలోకెల్లా ఎక్కువ అభివృద్ధి చెందిన దేశం అమెరికా సంయుక్త రాష్ట్రాలంటే కాదనేవారు తక్కువ. (ఇటీవల కాలంలో మాత్రం జపాన్ అమెరికాని అతిక్రమిస్తోంది) ఈ దేశమే ఆహారం విషయంలోనూ ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తోంది. భారతదేశంలోని రాష్ట్రాలలో ఎక్కువ తలసరి ఆదాయం కల రాష్ట్రాలు పంజాబు, హర్యానాలు. వ్యవసాయంలో వీటికే ప్రథమ స్థానం అన్న సంగతి అందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిన జిల్లాలే ఎక్కువ అభివృద్ధి చెందినవిగా పరిగణింపబడుతున్నాయి. రష్యా, చీనాల ఆహారపదార్థాల పరిస్థితి బాగాలేదని ఆ దేశాలవారు ఇప్పటికైనా అంగీకరిస్తున్నారు. భారతదేశం ఎంత వెనుకబడిఉన్నప్పటికీ ఆహారం విషయంలో అంత వెనుకపడిలేదు. ఈ పరిస్థితి మరింత మంచికే మారి భారతదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి మరింత అధికం కాగలదని ఆశించాలి.

సాహిత్యం — సమకాలీన వాస్తవం — 2

ప్రాథమిక హక్కును హరించే నిషేధాలు

ప్రజాస్వామ్యవ్యతిరేకులైన "ఫాసిస్టులు", ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఒక విషయంలో మనపాలి అభినందించవచ్చు! బ్రిటిష్‌పాలనం నుంచి ఈనాటివరకూ సాహిత్య గ్రంథాలను నిషేధిస్తూతన సంప్రదాయాన్ని కాపాడుతున్న భునతనుచూసి గర్వించవలసివస్తు!

బ్రిటిష్‌వాళ్ళు కేవలం పుస్తకాలను నిషేధించి సంతోషించేవాళ్ళు. ఆనాడు దేశంలో కాని ఎన్నో అడుగులకు ముందు వెళ్లి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రచయితలను నిర్బంధించింది. కుట్ర కేసులను బనాయించి సంవత్సరాల తరబడి రచయితలను కోర్టుల వెంబడి తిప్పుతూనే ఉంది!

ఇటీవల వాసిరెడ్డి సీతాదేవిగారి "మరీచిక" నవలను నిషేధించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం తన సాహిత్య వ్యతిరేక ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉంది. అకాడమీ కేదా రేడియోల ద్వారా ఈ వ్యతిరేక ఉద్యమాన్ని కొనసాగిస్తే ప్రజలు ఆ పరిధిలో హర్షించేవారేమో కాని, చట్టరీత్యా పుస్తకాలను నిషేధించి పోలీసు దమనకాండను అమలు చేయడం మాత్రం వచ్చి ప్రజాస్వామ్యవిరుద్ధమైన చర్య!

ఈ ప్రభుత్వ నిషేధ సాంప్రదాయానికి అనాటి వారసత్వం ఉంది. గతంలో "మా భూమి" నాటకం ప్రజల కీలకమైన సమస్య (భూమి గురించి)ను తీసుకొని విజయవంతంగా తన కర్తవ్యాన్ని నెరవేర్చింది. భూస్వామ్య విధానంలో ఫ్యూడల్ పరిపాలనకింద నలిగిన ప్రజల కడగండ్లను కళ్లకు కట్టినట్టు చూపి కదిలించింది. ఆ సందర్భంలోనే అనాటి కాంగ్రెస్ మంత్రులు టంగుటూరి ప్రకాశం, కళా వెంకట్రావుగార్లు ఆ నాటకాన్ని చూసి కంట తడి పెట్టారు. మరుసటి రోజు ఆ నాటకాన్ని నిషేధిస్తూ ఆజ్ఞలు జారీ చేశారు. రాజకీయంగా తమ కాళ్లకింది భూమి కదిలిపోతుందనే భయం వాళ్లను ఆ చర్యకు పురికొల్పింది.

అలాంటి వర్గ స్వభావంతోనే ఈనాటి దూరమవుతున్నారనే అంశాన్ని రచయిత్రి వారి వారసులు ఆ ప్రజా వ్యతిరేక సాంప్రదాయాన్ని సజావుగా కొనసాగిస్తున్నారు.

రాజ్యాంగ రీత్యా లభించిన ప్రాథమిక హక్కు "అభివ్యక్తి స్వేచ్ఛ". ఈ ప్రాథమికమైన ప్రజాస్వామిక హక్కును అదే రాజ్యాంగం కింద ఈ ప్రభుత్వం హరిస్తూనే ఉంది.

ఫలితంగా గత 12 సంవత్సరాల నుంచి ఈ పుస్తకాల నిషేధం ముమ్మరంగా సాగిపోతూ ఉంది. మార్స్, జంజాం (కవితా సంకలనాలు) ఇవుడు వీస్తున్న గాలి (కథానికలు) తదితర గ్రంథాల నిషేధం అమల్లో ఉంది. ఇప్పుడు "మరీచిక" నవల నిషేధం ఆ జాబితాలోకి చేరిపోయింది.

తనఅధికారానికి, వర్గానికి ముప్పు తెస్తున్నాయనే కారణంవిూద సాహిత్యాన్ని నిషేధిస్తే అర్థం చేసుకోగలము కాని "మరీచిక"లాంటి నవలను ప్రజలు చదవకూడదని అభ్యంతరం చెబితే ఈ అధికారుల సాహిత్యపరమైన అతి తెలివిపట్ల ఆశ్చర్యం వేస్తుంది.

సీతాదేవిగారు తమ నవలను మూడేళ్ల క్రితం ఒక వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించినప్పుడే "మరీచిక"ను నేను చదివాను. అది అటు ప్రభుత్వాన్ని కూలదోసే సామగ్రితో గాని, ఇటు ప్రజలను రెచ్చగొట్టే ఆలోచనలతోగాని, ఉత్తేజకరంగా సాగిందని అనుకోడానికి ఏమాత్రం వీలు లేదు.

ఆ నవలలో రెండు అంశాలను రచయిత్రి కలగావులగం చేసి "మరీచిక" అనే పదాన్ని నిష్ప్రయోజనంగా వదిలేశారు. కేవలం "హిప్పీ"ల పాయనవాద జీవితం గురించి చెప్పి, సాంఘికంగా ఈనాటి ధనిక యువతీయువక వర్గం తప్పు దారి పట్టిందని చిత్రించి ఉంటే "మరీచిక"కు అర్థం ఉండేది. కాని తీవ్ర వాద రాజకీయాలైన "నక్సలిజం" వైపు మళ్లివందువల్ల అది ఎండమావిగా మారుతున్నదనే సామ్యం వర్తమాన రాజకీయ సమస్యను వక్రీకరించడమే! వ్యక్తిగత హింసావాదాన్ని చేపట్టి రాజకీయంగా ప్రజలకు అస్పష్టంగానే వదిలేశారు. సాంఘిక, రాజకీయ సమస్యలు, నాటి తీవ్రతలను ఒకే గాటకట్టి చిత్రించినందువల్ల ఆ నవల తన ప్రభావాన్ని అనాడే కోల్పోయింది. ఇది సాహిత్యపరమైన ఒక అంచనా.

ఇలాంటి విమర్శనో లేదా తమకు తోచిన విమర్శనో ఈ అధికారులు పత్రికల్లో ప్రచురిస్తే ప్రజలు అలోచించేవాళ్ళు. అంతే తప్ప భిన్నాభిప్రాయం ఉన్న సాహిత్య గ్రంథాలను తొక్కిపెట్టాలనే దోరణిమాత్రం ప్రమాదకరమైన చర్య.

రష్యాలో భిన్నాభిప్రాయంగల సాహితీవేత్తలను నిర్బంధించినా, వారి పుస్తకాలను నిషేధించినా సోల్జనిత్సిన్‌లాంటి నవలా కారుణ్ని, దేశ బహిష్కరణ చేసినా ఈ ప్రభుత్వ అధికారులే కమ్యూనిస్టు దేశాల్లో అసలు సాహిత్యపరమైన స్వేచ్ఛ లేదని మనకు చెబుతారు. మరి తమ ప్రజాస్వామిక దేశంలో అభివ్యక్తి స్వేచ్ఛను నిరంతరం హింసిస్తున్న తమ ఘనత వహించిన గొప్ప చర్యల గురించి అనలు వోరెత్తరు!

మంత్ర తంత్రాల, క్షుద్ర సాహిత్యం, సెక్సు, బూతు శృంగార నవలలు, పత్రికలు విచ్చలవిడిగా యువతరాన్ని తప్పు దారి పట్టిస్తున్నా ఈ ప్రభుత్వం తమ రాజ్యాంగ బాధ్యతను గుర్తు చేసుకోదు. భిన్నమైన ఆలోచనా దోరణిలో ఉన్న సినిమాలను, పుస్తకాలను, నాటకాలను (ఇటీవల ఐ.ఎస్. జోహార్ రచించిన నాటకం "భుట్టో" మహారాష్ట్ర ప్రభుత్వం అనుమతించలేదు) ని షేధించి ప్రజల ప్రాథమిక హక్కును మాత్రం హరించగలదు.

ఏ వ్యవస్థలో ఉన్నా సాహిత్యాన్ని ప్రజల మధ్యకు తీసుకువెళ్లి, వారి నిర్ణయానికి వదిలేయడం నాగరికతా లక్షణం! ని షేధించి అణచి పెట్టడం మాత్రం సాహిత్యరీత్యా హక్కుల దృష్ట్యా బాబాటంగా ప్రజలను అవమానించడమే!!

— నిఖిల్

తేనెలు

శివాజీ కులము

ఆర్యా, మీ పత్రికలో, మహారాష్ట్రకు చెందిన శివాజీ యే కులమునకు చెందిన వాడనే ప్రశ్నలేనెత్త బడినది. శ్రీ పులిచర్ల మల్బారావుగారు అనలు ప్రశ్నను దాటవేసి గగభట్టు శివాజీని వ్రాత్యక్షత్రియునుగా యెంచి ప్రకటించి యున్నారని తెలిపియున్నారు. భారతదేశ చరిత్రలో అనాది నుంచి వచ్చుచున్న ఆచారమేమిటంటే ఒక వ్యక్తి దేశానికి గాని దేశములో కొంత భాగానికి గాని రాజుగా ప్రకటించుకున్నప్పుడు అతని ప్రజలు అంతకు పూర్వము అతను ఏ కులము వాడైనప్పటికీ అప్పటినుంచిఅతనిని క్షత్రియునిగా పరిగణించుట జరుగుచున్నది. శివాజీని క్షత్రియుడుగా పరిగణించుటకు మహారాష్ట్ర బ్రాహ్మణ పండితులు అంగీకరించనందున శివాజీ కాశీ నుంచి గగభట్టును పిలిపించుకొని కాశీ పండితుని ద్వారా క్షత్రియ పరిగణను పొందకలిగెను. శివాజీ మహారాష్ట్ర పట్టాభిషేక మహోత్సవానికి ఏర్పాట్లు సంవత్సరము పొడుగునా జరిగినవి. ఆ పుత్సవానికి మొత్తము ఖర్చు రు 5 కోట్లు అయినవి. పుత్సవ రోజున ఖర్చు రు 50 లక్షలు అయినవి. గగభట్టుకు ముట్టజెప్పినది రు. ఒకటిన్నర లక్షలు. పుత్సవము పూర్తి అయేటప్పటికి శివాజీ మహారాజు బొక్కసము కాశీ అయినది. శివాజీ కులము కుర్మీ అయి వున్నది. కుర్మహా అంటే భూమి, అదివున్నవాడు కుర్మీ. కుర్మీలకు పర్యాయ పదము కుంభీ అయివున్నది. మరాటా అనేది వాళ్ళు ఉపయోగించుకొనేబిరుదు వాచకము. మహారథుల నుంచి వచ్చిన మరాటా పదము. కర్ణుని యుద్ధ నైపుణ్యమును బట్టి మహారథి కర్ణ అనే బిరుదు కర్ణునికి యివ్వబడినది. రాజులకు, రాజ బంధువులకు మాత్రమే క్షత్రియులు అనే పదము పరిమితమై వుండేది. అంతకు పూర్వము వైశ్య, శూద్ర కులమునకు చెందిన వారైనా రాజుగా ప్రకటించుకున్న తరువాత క్షత్రియ కుల నామము ధరించుట అన్నది నుంచి సంప్రదాయ సిద్ధముగా వచ్చుచున్న ఆచారమే. చాలుక్యులు, చోళులు, కాకతీయులు రాజ్యాధికారమునకు వచ్చిన తర్వాత క్షత్రియ కులనామములు ధరించుటవల్లనే వారి శిలా శాసనములలో కొన్నిచోట్ల చతుర్థ కులమని పేర్కొనబడటం మరికొన్ని అనే గజిబిజికి కారణమైనది.

క్షత్రియులు శివుడుకూడ పెద్ద సంఖ్యలలము కల్గిన కులాలుగా పేర్కొన బడినట్లు చారిత్ర కాధారములలేవు. భారత దేశమ్ములోని అస్సాము మరియు హిమాలయ పర్వతముల నామకొని యున్న ప్రదేశములతో జాతీయ తెగల నుంచి యేర్పడిన యేకొద్ది కులములో మినహా తతిమ్మాకులాలన్ని ప్రధానముగా ఆర్థిక సాంఘిక వ్యత్యాసముల వలన యేర్పడినవే అయి వున్నవి. మహారాష్ట్రఎ అనుకొనియున్న గుజరాతులో నాల్గింట మూడువంతులు కుర్మికులమునకు చెందిన వారే. మిగతా పాల్గవ వంతు రైతు వర్గానికి చెందిన వారు క్షత్రియులని పిలువబడుచున్నప్పటికి వారంతా ఆదిలో కుర్మీకులమునకు చెందిన రైతువర్గీయులే అయివున్నారు. బ్రిటీషువారు యీ దేశములో సాంత ప్రభువులుగా వదిలివేసిన 525 సంస్థానాధిపతులలో సగం మంది ఒక్క గుజరాతులోనే యున్నారు. కనుక గుజరాతులో యెక్కువ సంఖ్యలో కనువడే క్షత్రియులు కూడా ఆదిలో కుర్మిలే. ఆంధ్రప్రదేశ్‌ములోని కమ్మ అనే పదము మహారాష్ట్రలోని కుర్మీ కుంభీ అనే పదములకు సంభందించినదే. కమ్మ అనే పదము కమతము. అనగా వ్యవసాయము అనే అర్థములో వుపయోగించ బడినదే. ఆంధ్రదేశంలోని రెడ్లు కూడా మహారాష్ట్రలోని కుంభీ కులమునకు సంభందించిన వారే. కాకతీయులకు మూలపురుషుడైన కాకర్త్య గుండన ఒక శిలా శాసనములో తాను రట్టగుడి అని చెప్పుకున్నాడు. రట్ట అనే పదము నుంచి రెడ్డి అనే సైనిక బిరుదు వాచక పదము వుత్పత్తి అయినది. రెండవ పదము గుడి వ్యవసాయదారుడనే అర్థమును సూచించుచున్నది. ఆంధ్రదేశములోని వెలములు అనే పదము అరవ ప్రాంతమునకు చెందిన వెళ్లాళ అనే పదములో నుంచి వచ్చినదే. వెల్లా అనే అరవపదమునకు అర్థం వ్యవసాయదారులని యున్నది. సంకుచిత దృష్టిపదములో సాంఘిక వ్యత్యాసములు పెంచుకొని భిన్ననామములతో పిల్చుకున్న వృత్తికిని ఆంధ్రదేశములోని కమ్మ, రెడ్డి, వెలము కులములు వాస్తవానికి ఒకే వ్యవసాయ కులమునకు చెందిన వారే. కుర్మీలని పిలువబడే రైతులు యు, పి. రాష్ట్రములోను, బీహారు రాష్ట్రములో కూడా నున్నారు. 1952 మద్రాసు గవర్నరుగానున్న శ్రీ ప్రకాశ్ ఆచార్య రంగాగారియిల్లు మాడాటానికి నిడుబ్రోలు వచ్చినపుడు రైతులయిండ్లు వారి ఆచారసాంప్రదాయములు గమనించి తన రాష్ట్రమైన యు.పి. లోని కుర్మీలకు ఆంధ్రదేశములోని కమ్మవారికి అన్ని పోలికలు సరిపోతవని వాక్పృచ్ఛియున్నారు. ఈ కులముల చరిత్రలు కాలక్రమేపి ఎంత గజిబిజి కలిగించేది అనే సంగతి తెలుసుకొనుటకు ఒక చిన్న ఉదాహరణ చూపిస్తాను. యు.పి. రాష్ట్రములోను, బీహారు, భూమిహారులు అనే వ్యవసాయకులం వారు వున్నారు. ఆంధ్రదేశములో విశ్వకర్మలు విశ్వబ్రాహ్మణులని పిలుచుకున్నట్లుగా కన్నరకర్మ చేసే వారు వాయీ బ్రాహ్మణులని పిలుచుకున్నట్లుగా బీహారు రాష్ట్రములో కొంత మంది భూమిహారులు తాము బ్రాహ్మణుల మని పిల్చుకొనుట అలవాటు చేసుకున్నారు. వుత్తర హిందూస్థాన పరిస్థితులు నా మూలాగ్రముగా ఎరిగిన శ్రీ పి. రాజేశ్వరరావుగారు బీహారులోని భూమిహార్లు బ్రాహ్మణ కులమునకు చెందిన వారని ప్రకటించటం జరిగినది.

— పువ్వాడ నాగేశ్వరరావు,
3—2 అరడల్‌పేట, గుంటూరు.

ఎవరు నిజమైన స్వాతంత్ర్య సమరయోధులు ?

మహాశయా ! ఇటీవల తెనాలిలో జరిగిన స్వాతంత్ర్య సమర యోధుల మహాసభకు వెళ్లవద్దని పత్రికా ప్రకటనలు కొంతమంది పెద్దలు ఇచ్చారు. ఆ మహాసభ ఇందిరాగాంధీకి వ్యతిరేకమని దుష్టశక్తుల మహాసభయని వారు ఆ ప్రకటనలో వివరిస్తూ ఇతర స్వాతంత్ర్య యోధులను సభలకు హాజరు కారాదని హెచ్చరిక చేశారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయము.

పూజ్యులు సర్వశ్రీ కందుల వోబుల రెడ్డి, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, పి. ఎల్. సుందరరావు, శ్రీ ఎ. రుద్రాజీ, పృథ్వీసింగ్, రాపాడ నారాయణరెడ్డి మున్నగు వారంతా దుష్టశక్తులా ? దొంగ స్వాతంత్ర్య సమర యోధులా ? ఇందిరా గాంధి వ్యతిరేకులా ? వీరిలో ఒక్క శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు తప్ప తక్కిన వారంతా ఎవరని ? ?

స్వాతంత్ర్య సమర యోధులంటే అన్ని పార్టీలవారు, అన్ని వర్గముల వారు, అతివాదులు, విప్లవకారులు, కాంగ్రెస్ (ఐ) కాంగ్రెస్ (జె) కాంగ్రెస్ (యస్) కాంగ్రెస్ (పి), జనతా, కమ్యూనిస్టు, మార్క్సిస్టు, భారతీయ జనతాపార్టీ, ఒక్కరేమిటి అన్నిరకాల పార్టీలవారు భారత స్వాతంత్ర్య పోరాటములో పాల్గొన్న, త్యాగాలు చేసిన స్వతంత్ర్య సమర యోధులేనని ప్రకటనలు యిచ్చిన పెద్దలు గుర్తించుకోవాలి.

ఇప్పటికైనా ఎవరు నిజమైన స్వాతంత్ర్య సమర యోధులో ఎవరు కారో ప్రజలు, ప్రభుత్వము తెల్సుకోగల్గాలి.

—గోవాడ వీరీక్షణరావు, స్వాతంత్ర్య సమర యోధుడు, మచిలీపట్టణము.



యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

10 వ సర్గ

తత ప్రత్యుహసిప్రాప్తే
ప్రాపదిర్మార్థ నిశ్చయః
రాక్షసాధిపతేర్వేశ్మ
భీమకర్మా విభీషణః 1

మర్నాడు వేకువజామున విభీషణుడు లేచాడు. ధర్మాధర్మాలు విమర్శించాడు. ఒక నిర్ణయానికివచ్చి అన్నయింటికి వెళ్లాడు.

(తనమాటవినక కోపించి ఏ అపకారంచే నా చెయ్యని ధర్మబోధ చెయ్యవలసిందే అనే నిరయినానివచ్చి అన్నయింటికి వెళ్లడం సాహసముతో కూడిన పని. అలాటిపని చెయ్యడానికి పూనుకున్నాడు. 'భీమకర్మ' అనే విశేషణానికి ఇదీభావం.)

—: రావణ ఉపనం :—

శైలాగ్రచయసంకాశం
శైలశృంగ మివోన్నతం
సువిభక్త మహాపిష్కం
మహాజన పరిగ్రహమ్ 2

రావణుసిబిరం కొండశిఖరం అంత ఉన్నతంగాఉంది. కొన్నిశిఖరాలు ఎత్తరాతిపోసినటు వెడెల్పుగాఉంది. దాని కిక్కలు ఎచ్చుతక్కువలు లేక తీర్చి దిద్దినట్టున్నాయి. బాగా చదువుకున్న పండితులాభవనానికి నిత్యనూతనాలంకారాలు.

మతిమద్భి ర్మహామాత్రైః
అసురై ర్వరదర్పితైః
రాక్షసైరాప్త పర్యాప్తైః
సర్వతః పరిరక్షితమ్ 3

బుద్ధికి బృహస్పతులూ, విశ్వసనీయులూ ప్రేమాభిమానాలు కలవారున్నూఅయిన ప్రధానులూ ఆ సమయానికివచ్చి ఉచితాసనాలపై కూర్చున్నారు- యమభటుల్లాంటి రాక్షసభటులు ఈగ లోనికి చొరరానివిధంగా కాపలాకాస్తున్నారు.

(సశేషం)



మాఊరి సమస్యా

(ఈ క్రింది మాఊరిసమస్య పంపిన వారందరికి ఒకనెలరోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి లిపావం.)

దేవరకద్ర

మా ఊరికి బస్‌స్టాండ్ లేదు.

బి. నారాయణ కేర్ కె. రాములు
వి. డి. వో, దేవరకద్ర, ఆత్మకూరు తాలూకా (మ. న.)

బి. రామసాగరం

కరెంటు ఉందికాని మాఊరి వీధిదీపాలు వెలగవు.

ఏనుగుల కుల్లాయప్ప, శ్రీనివాసులు గారి కుమారుడు, బి. రామసాగరం, వయా బెలుగుప్ప కళ్యాణదుర్గం తాలూకా (అనంతపురం)

అడివి నరసన్నపాలెం

వానలువస్తే మాఊరికి బస్సులు నడవవు.

బండి భూషణము, టీచరు, సి.ఎస్.సి. ఎలిమెంటరీ బడి, అడివి నరసన్నపాలెం, చిల్లపల్లి పోస్టు నూజివీడు తాలూకా కృష్ణా

రదిరిలో రంగస్థల నిర్మాణం

ఆర్యా ! ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్ద తాలూకా అయిన కదిరి పట్టణంలో ఇంతవరకూ ప్రభుత్వం రంగస్థలాన్ని నిర్మించక పోవడం చాలా హాస్యాస్పదమైన విషయం. సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని మంత్రులు సభలలో ఉపన్యసిస్తూనే ఉన్నారు. కళాకారులకు కావలసినది ముఖ్యంగా రంగస్థలం.

—నటశ్రీ, యువరచయిత, శారదా టైప్‌రైటింగ్ ఇన్‌స్టిట్యూట్, కదిరి (అనంతపురం)

దొంగతనాలు

ఆర్యా ! మంగళగిరిలో దొంగతనాలు పెరిగిపోతున్నాయి. జనంలో ఆందోళన అధికంగా ఉంది. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మనవి.

—శ్రీ అద్దేపల్లి కోటేశ్వరరావు, కేర్ శ్రీ వరుచూరి వెంకటేశ్వరరావు, శ్రీ ఉమా హెయిర్ కటింగ్ సెలూన్, మెయిన్‌బజారు, మంగళగిరి (గుంటూరు)

[నిన్నటి సంచిక తరువాయి]

80

శుద్ధి

"ఖామోష్ !" దిలేర్‌ఖాన్ గద్దింపులో మొగల్ సర్దార్లంతా అదిరిపడ్డారు.

"రాజా శివాజీ మనకూ, మన పాదుషాదారికీ శత్రువు అది నిజం. వారిని సమూలంగా ఓడించాలి అది మన కర్తవ్యం. అంతకు మించి రాజా శివాజీని గురించి ఒక బొల్లిమాటఅనాడా ఎవ్వరూ పలుకరాదు. వారు రుస్తుమ్-ఇ-హింద్ అనదగిన మహా వీరులు. బురాన్‌ను, దుసీదులను, చౌత్వీలను గౌరవించే ధర్మపరులు. వారినిచూసి మొగలాయిలంతా తమ ప్రవర్తనను సరిదిద్దుకోవలసి వుంది!"

అంతవరకూ శివాజీని గురించి నోటికివచ్చినట్లు దుర్భాషలాడుతున్న సర్దార్లంతా టక్కున నోళ్ళు మూసుకున్నారు తలలు వంచుకున్నారు

శివాజీని అణచివేయడానికి ఆలంగీరీ పాదుషావారు ప్రత్యేకంగా పంపిన ఇరువురు సైన్యాధిపతుల్లో ఒకడైన దిలేర్‌ఖాన్ శివాజీ గొప్పతనాన్ని వేనోళ్ళ పొగుడుతూ వుంటే వారు నిస్సహాయంగా ఉండిపోయారు.

కొద్ది క్షణాల లోపువారి వారందరి దృష్టి ఆ శిబిరంలో ఓ ప్రక్కన గంభీరంగా అధివసించివున్న మహమ్మద్ కులీఖాన్‌పై ప్రసరించింది. ఇద్దరు సైన్యాధిపతుల్లోనూ రెండవవాడతడు.

దిలేర్‌ఖాన్ మాటలకు అతని ముఖకవళికలు ఎలా మారతాయో గమనించాలని వారి తాపత్రయం.

కాని అతడు నిర్లిప్తంగా చీకట్లోనికి ఎటో చూస్తూ ఉండిపోయాడు.

సర్దార్లంతా ఎటువాళ్ళటు చెదిరిపోయారు.

శిబిరం వెలువడ్డాక ఒక క్రొత్తసర్దారు తన మిత్రుడైన మరో సర్దార్ని ఇలా అడిగాడు

"యార్ ! ఇందాక మీరంతా మహమ్మద్ కులీఖాన్ వైపు అదోలా చూశారే ! ఏమిటి దాన్లో అంతరార్థం ?"

"నువ్వు క్రొత్తవాడివి గనుక తెలిసివుండకపోవచ్చు. చెబుతా విను. కులీఖాన్ అసలు ఎవరనుకున్నావ్ ?"

"కులీఖాన్ కులీఖాన్ కాక మరెవరు ?"

"నేతాజీ ఫాల్కార్ !"

"అంటే ఒకప్పుడు రాజా శివాజీకి కుడిభుజమై వర్తిల్లిన మహాయోధుడు కదా ?"

"అవును. ఆ నేతాజీయే ఈ కులీఖాన్"

"మరి మతం ఎలా మారాడు ?"

"మారలేదు. మార్పించారు. అదో పెద్ద కథ. క్లుప్తంగా చెబుతా విను. పదేళ్ళక్రితం శివాజీపై అలిగి మొదట బీజపూర్‌వారి కొలువులోనూ, ఆనక జయసింగు చూపిన ప్రలోభాలకు లొంగిపోయి మొగల్ ఫౌజులోనూ చేరాడు. శివాజీ అగ్రా నుండి తప్పించుకు పోయాక, ఆలంగీర్ పాదుషావారు ఆ ఉక్రోషం పట్టలేక నేతాజీ ఫాల్కార్‌ను బంధించి అగ్రాకు పంపవలసిందని హుకుమ్ జారీచేశాడు. మిర్జారాజా జయసింగ్ వెన్వెంటనే నేతాజీని పైకుచేసి అగ్రాకు పంపారు. అక్కడ నేతాజీని భయపెట్టి బలవంతాన ముస్లింగా మార్చి మహమ్మద్ కులీఖాన్ అని నామకరణంచేశారు. ఎనిమిదేళ్ళపాటు అష్టవిస్థాళ్ళలో ఎడతెగని పోరాటాలు సలిపినమీదట, శివాజీని అణచటానికి ఇతడే సమర్థుడని నిశ్చయించి దిలేర్‌ఖాన్‌కు తోడుగి దక్కన్‌కు పంపారు పాదుషావారు. అదుగో అలా మళ్ళీ పదేళ్ళ తర్వాత మహారాష్ట్రం చేరుకుని ఇప్పుడీ సతారా సమీపంలో ఇక్కడ విడిదిచేసివున్నాడు నేతాజీ ఫాల్కార్ పురఫ్ మహమ్మద్ కులీఖాన్"

"ఎంత దారుణం యార్ ! ఒక వ్యక్తిని బలవంతంగా మతం మార్పించి పదేళ్ళపాటు మాతృభూమికి ఎడం చెయ్యడం మళ్ళీ వెనుకటి నాయకుని మీదికే పురికొల్పి పంపడం ?"

"ష్ ! పెద్దగా అనకు. పీకలెగిరిపోతాయి"

"సరేగాని దిలేర్‌ఖాన్ శివాజీని అలా పొగిడేస్తూ ఉంటే పాపం ఆ కులీఖాన్‌గారి మనస్సు ఎలా ఉందో ?"

"అల్లాకే ఎరుక"

జాతీయ సమైక్యతపై ప్రకాశంసంస్థ హైదరాబాదులో ఏర్పాటుచేసిన జాతీయ సదస్సులో ప్రసంగిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ జి. రామిరెడ్డి, విద్యామంత్రి శ్రీ శేషారావు శ్రీ అనిపాషా చిత్రంలో వున్నారు.

జాతీయ సమైక్యత అంటే మతసామరస్యం మాత్రమే కాదు

హైదరాబాద్, జూన్ 12:

భారత జాతి మొత్తం గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజలుగా రెండు వర్గాలుగా విభజింపబడిందని. ఈ రెండు వర్గాలలో వున్న ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాలను సరిదిద్దితే మరికు జాతీయ సమైక్యత సాధించడం సాధ్యం కాదని విద్యా శాఖ మంత్రి శ్రీ శ. శేషారావు అభిప్రాయ పడ్డారు.

ప్రకాశం అధ్యయన అభివృద్ధి సంస్థ "జాతీయ సమైక్యత" అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటూ జాతీయ సమైక్యత కేవలం మత సామరస్యం సాధించటంలో పూర్తవు తుందన్న వాదనను తాను అంగీకరించ జాలనని శ్రీ శేషారావు అన్నారు.

గ్రామ ప్రజలకు మంచినీరు లభించి అలమటిస్తూ వుండే పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులు వారానికి వారు పారయినా "కోరికలపై" పెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారని. రెండు చిన్న గ్రామాలను కలిపేందుకు ఒక చిన్న వంతెన ఏర్పాటు చేయలేని స్థితిలో వున్న మనం ఆరం వరం లేని ఈ విద్యార్థుల గొంతెమ్మ కోరికలు తీర్చాలా అని మంత్రి ఎత్తిచూపారు.

ఎక్కడ ఏ చిన్న మర్దన జరిగినా ఇరు వర్గాలు ఏ మతానికి చెందిన వారన్నదానిపై మన దృష్టి పోకుండా ఆ ఘర్షణకు కారణాన్ని సమస్యను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలని ఆయన అన్నారు.

సామాజిక అవసరాలను తీర్చే పద్ధతిలో విద్యావిధానాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు.

జాతీయ సమైక్యత సాధించడం అవసరమైన కార్యక్రమాన్ని రూపొందించుకుని గ్రామ స్థాయినుండి కమిటీలను ఏర్పాటు చేసి కృషి చేయాలని ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ అక్బర్ లీఖాన్ తమ ప్రాంతంలో సన్యాసంలో పేర్కొన్నారు.

ఈ రెండు రోజుల సదస్సులో అటి అవసరమైన కార్యక్రమం రూపొందిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కొద్దిమంది మాత్రమే "సెక్యులరిజమ్"ను అరం చేసుకున్నారని ప్రధాన వక్తగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఎం. జి. రాంరెడ్డి అన్నారు.

మత మౌఢ్యమైన వరస్వర అవగాహన లోపం ప్రాంతీయతత్వం కులవిభేదాలు పేదిన్న జాతుల జాతి సమైక్యతకు ప్రతి బంధకాలుగా నేడు రూపొందాయని అన్నారు.

విద్యాలయాలలో అమ్మిన్న పద్ధతి. అలాగే ఉద్యోగాలకు నియామకాల తీరు జాతి సమైక్యతకు దోహదం చేస్తున్నదా హాని కలిగిస్తున్నదా అన్నది ఆలోచించాలని ఆయన అన్నారు. తారామతి కిలు, రేడియో, సినిమాలు జాతిసమైక్యతకు పాటుపడాలని ప్రొ॥ రెడ్డి కోరారు.

వివిధ మతాల వారి మధ్య కియాం దోళనల లోలగి పోవడానికై అందరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ మైనారిటీల కమీషన్ చైర్మన్ శ్రీ అనిఫ్ పాషా తమఅధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

ప్రకాశం అధ్యయన అభివృద్ధి సంస్థ కార్యదర్శి డా॥ టి. సూర్య నారాయణరావు స్వాగతం పలికారు.

దేశవ్యాప్తంగా అనేక మంది ప్రముఖుల నుండి సదస్సు నిర్వహణ పైనవి పిన సందేశాలను సదస్సు డైరెక్టరు శ్రీ పి. సత్యనారాయణ చదివారు.

సదస్సు కన్వీనర్ శ్రీ నరసిహారావు వందన సమర్పణ చేశారు. (హి.స)

6వ ప్రణాళికాంతానికి దేశంలో 170 ప్రాంతీయ గ్రామీణ బాంకులు

వెల్లూరు, జూన్ 12:

ఆరవ పంచవర్ష ప్రణాళికాంతానికి దేశంలో ప్రాంతీయ గ్రామీణ బాంకుల సంఖ్య 115 నుండి 170 కి పెరుగు తుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ చెప్పారు.

అక్కడ ఏనాటికి గ్రామీణ బాంకులు ప్రారంభమై, గ్రామీణవరవడిలో 60 శాతం బాంకులద్వారా ఋణ సౌకర్యం లేదని, కమర్షియల్ బాంకులలో దీపాలు ఐదురెట్లు పెరిగాయని, బాంకుల సంఖ్య 1800 మంది 36 వేలకు పెరిగిందని ఆయన అన్నారు.

బాంకులు గ్రామీణ ప్రాంతాలకు బాగా సేవ చేయాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ముఖ్య మంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో కొత్తగా బాంకులను ప్రారంభించేందుకు ఏర్పరుచుకున్న జనతా బ్యాంకు మిలిన పదిలక్షల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆరు 15 లోగా పరంగల్, కరీంనగర్‌లలోను, పశ్చిమ జనవరిలోగా గుంటూరు లోను గ్రామీణ బాంకులు ప్రారంభించడం జరుగుతుందని ప్రకటించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రవాణా, నివాస వసతులను మెరుగు పరచేందుకు కేంద్రం నిధులు సమకూర్చాలని కోరారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కోన ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాలకు బాంకింగ్ వసతులను విస్తరించడం గురించి ఇప్పుడు ఆలోచించాలి. దేవాలయాల ధర్మసంస్థల భూములను కొనుగోలు చేసేందుకు కౌలుదారులకు వ్యవసాయాభివృద్ధి బాంకు దీర్ఘకాలిక ఋణాలు యిచ్చేందుకు అనుమతించాలని ఆయన కేంద్రమంత్రిని కోరారు.

రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి స్వాగతం చెప్పారు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి. వెంకటరావు ప్రసంగించారు. సహకార శాఖమంత్రి శ్రీ అమరనాథరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున 15 శాతం వాటా ఇవ్వని గ్రామీణ బాంకు అధ్యక్షులిస్తా అందజేశారు.

అణురంగంలో భారత్, తూర్పు జర్మనీల సహకారం

న్యూఢిల్లీ, జూన్ 12:

అణురంగంలో భారత్, తూర్పుజర్మనీలమధ్య సహాయ సహకారాలకు ఒక ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై చర్చలు జరపడానికి తూర్పుజర్మనీనుండి ప్రత్యేకంగా ఇరదు పక్షాల ప్రతినిధివర్గం భారత్‌కు వచ్చింది.

ఈ బృందం ఈ నెల రం ప్రారంభంలో బొంబాయిలో అణుశక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎన్. సేఠ్నాతో చర్చలు జరిపింది.

చర్చల వివరాలను గోప్యంగా ఉంచారు. ఆ అణుశక్తి అధికారులతో చర్చల అనంతరం ఏదో ఒక ఒప్పందం కుదిరినట్లు ఇక్కడ అధికారవర్గాలు తెల్పాయి.

తూర్పుజర్మనీ బృందానికి సైన్స్, టెక్నాలజీ మంత్రిత్వశాఖ డెప్యూటీ డాక్టర్ హారిమెడ్ నాయకుడు.

ఈ బృందంలోని మరో సభ్యుడు జి. డి. ఆర్. అకాడమీ ఆఫ్ సైన్సెస్ డెప్యూటీ జనరల్ డాక్టర్ హిరిమాన్.

అణుఇంధనాలకు సంబంధించినవివరాలను తెల్పడానికి తూర్పు జర్మనీ బృందం సిద్ధమైనట్లు తెలిసింది.

తూర్పుజర్మనీ నుండి సైన్స్, టెక్నాలజీ శాఖ కార్యదర్శి శ్రీ ఎన్. వరదరాజన్‌తో, అధికారులతో రెండు సమావేశాలు జరిపింది.

అణురంగం, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక శాస్త్రాలకు సంబంధించిన ఇతర రంగాలలో సహకరించుకోవడానికి ఉద్దేశంపబడిన ప్రతిపాదనలు పెట్టెంబరులో బెర్లిన్‌లో జరిగే ఐదవ భారత్-తూర్పు జర్మనీ సమిష్టి సంఘం సమావేశంలో చర్చకు రావచ్చును.

ఇరాన్ సూచనకు ఇరాక్ షరతు

బీరూట్, జూన్ 12:

మధ్యప్రాచ్య సంక్షోభం ఉపశమనానికి ఇరాన్ సైన్యాలను ఇరాక్‌గుండా పంపాలన్న ఇరాన్ సూచనకు ఇరాక్ ఆమోదం తెలిపింది. అయితే 21 మాసాలుగా సాగుతున్న గల్ఫ్ యుద్ధం ముగింపుకు ఇరాన్ అంగీకారం తెలపాలని షరతు పెట్టింది.

ఇరాన్ సూచనను ఇరాక్ అధికార ప్రతినిధి బీరూట్‌నుంచి నార్వే ఫరాలకై ఇరాన్ విమానాలను ఉపయోగించిందని. కిమక అదే విధంగా సైన్యాన్ని కూడా పంపవచ్చునని అన్నారు. ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్ శ్రీ హాషిమి రఫ్‌సంజాని యుద్ధం ముగింపుకు ఈ కోర్కె ఒక క్రొత్త షరతుగా పర్కొన్నారు. ఇదివరకే నాలుగు షరతులు పెట్టిందని చెప్పారు. అయిన ప్రకటనను టెహరాన్ రేడియో ప్రసారం చేసింది. ఇరాక్ మీదుగా సైన్యాలను పంపడం గురించి ఇరాన్ అధికారులలో చర్చలు ఇరాక్ సిద్ధంగావుందని అధికార ప్రతినిధి చెప్పారు

యుద్ధవిరమణ ఉత్తర్వు జరిగినా ఇరాన్ దాడులు చేసినందున ఇరాక్ సైన్యం ఎదురు కాల్పులు జరుపక తప్పలేదని ఇరాక్ వార్తాసంస్థ ప్రకటించింది. ఇరాక్ అగ్రస్థానాలలోకి చొచ్చుకు రావడానికి ఇరాన్ ప్రయత్నించగా ఈ పరిణామం సంభవించింది. 37 మంది ఇరానియులు మరణించారు. ఒక వాహనం ధ్వంసమయింది, ఇరాకీలు నలుగురు మరణించారు.

"బోర్డుల"ల సంస్కరణకు ఎన్. టి. ఆర్. యువసేన ఉద్యమం

హైదరాబాద్, జూన్ 12:

ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంస్థల కార్యాలయాలు తమ బోర్డులు తెలుగు భాషను పరిరక్షణలో తీసుకోవాలి. తెలుగువాడిలో అన్ని ప్రభుత్వ ప్రజా సంస్థల కార్యాలయాలు తెలుగు భాషలోనే తమ బోర్డులు ప్రకటించాలని ఎన్. టి. ఆర్ యువసేన అధ్యక్షులు శ్రీ ఎస్. రాజేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు.

జూలై 1వ తేదీలోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రజా సంస్థలు తమ బోర్డులు ప్రధానంగా తెలుగు భాషలో వ్రాయించాలనీ ఆ గడువులోగా మార్పులు చేయనట్లయితే, యన్. టి. ఆర్. యువసేన కార్యకర్తలు తెలుగు భాష ప్రధానంగా లేని బోర్డులు సంస్కరించి పర్యవసానానికి బాధ్యులు కాగలరని ఆయన హెచ్చరించారు

హసన్‌పర్తి సబ్‌జైల్ సెక్టర్ సస్పెన్షన్

సిద్దిపేట, జూన్ 12.

సిద్దిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీ పాండుకి హుసేనను గత నెల 17 రాత్రి వరంగల్ జిల్లా హసన్‌పర్తి సబ్‌జైల్ సెక్టర్ పర్యవేక్షించినందుకు ఆయనను సస్పెండు చేసినట్లు సిద్దిపేటకు చెందిన వ్యక్తికా విలేకరులు హసన్ పర్తికి వెళ్ళినప్పుడు వరంగల్ జిల్లాకు చెందిన పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. శ్రీ పాండుక్‌హుసేన్, మరి కొంతమంది కలసి రాత్రి 1.30 ప్రాంతములో కాకుల హసన్‌పర్తి గ్రామానికి వచ్చి వ్యభిచార గృహం ఉందే ప్రాంతములో కాలు ఆపి కాలు దిగి పోయుంటే సబ్‌జైల్ సెక్టరు గమనించి శ్రీ పాండుకి హుసేనను పిలిచి ప్రశ్నిస్తే సబ్‌జైల్ సెక్టర్ వల్ల దురుసుగా ప్రవర్తించినాడని అనుమానంపై శ్రీ పాండుకి హుసేనను ఆ రాత్రికి పోలీసుస్టేషన్‌లో వుంచి మరుసటి రోజున ఏడుదల చేయటం జరిగినదని పోలీస్ అధికారి తెలిపారు. శ్రీ పాండుక్‌హుసేన్ వద్ద ఐదువందల రూపాయలు లంచం తీసుకొని విడుదల చేసినట్లు శ్రీ పాండుక్‌హుసేన్ చేసిన ఆరోపణను పోలీస్ అధికారి ఖండించారు.

ఇది ఇలా వుండగా సిద్దిపేట మున్సిపాలిటీ సమావేశంలో శ్రీ పాండుక్ హుసేన్‌ను అక్రమముగా నిర్బంధించిన ఉద్యోగిపై తగిన చర్య తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

6 రోజుల పోరాటంలో వేలాది లెబనీస్ పౌరుల మరణం

బీరూట్, జూన్ 12:

లెబనాన్‌లో ఆరురోజులపాటు సాగిన పోరాటాలలో వేలాదిపౌరులు మరణించినట్లు కొందరు గాయపడినట్లు రెడ్‌క్రాస్ అధికారులు అంచనా వేస్తున్నారు. తీవ్ర గాయపడుతుండు, వేలాది శరణార్థులకు అత్యవసరంగా వసతులు సమకూర్చవలసిన అవసరం కలదని చెప్పారు. జెనీవాలోను, నైరోబీలోను విమానాలు సిద్ధంగా వున్నాయి బీరూట్ విమానాశ్రయం తిరిగి తెరవగానే అవి బయలుదేరుతాయి

సిడాన్ పట్టణంలో 30 వేల మంది గాయపడ్డారని, 1000 మంది మరణించారని రెడ్‌క్రాస్ తొలి లెక్కలు సూచిస్తున్నాయి. బీరూట్‌కు 40 కి మీ. దక్షిణంగా ఈ పట్టణం వున్నది.

ఇస్రాయెల్ విమానాలు బీరూట్ శివార్లపై ఉక్రతారం రాత్రి బాంబులు సాగించాయి అంతకుముందు పగలంతా ఉధృతంగా తిరిగాయి. పాలస్తీనా దళాలు ఇస్రాయిలీ టాంకులను ఎదుర్కొని రాజధాని నగరం వుత్తరభాగాన్ని అడ్డగించాయి. పదిమంది ఇస్రాయెలీ విమానాలు బాంబులు వేశాయి.

కఫ్ ఎలియాస్ గ్రామం పై పుగా ఇస్రాయెలీ టాంకులు చొచ్చుకురావాలని ప్రయత్నించాయి. ఈ గ్రామం కీలకమయిన స్థానంలో వున్నది.

పెండి, బంగారు ధరలు

బొంబాయి, జూన్ 12

పెండి ప్రారంభధర	రు. 2620.00
ముగింపు ధర	రు. 2620.00
సాంధరు బంగారం	రు. 1665.00
ముగింపు ధర	రు. 1665.00
22 కారట్ల బంగారం	
ప్రారంభ ధర	రు. 1526.00
ముగింపు ధర	రు. 1526.00

ఉష్ణోగ్రత

గరిష్ట	37 సెం. డి.
కనిష్ట	27 సెం. డి.
గాలిలో తేమ	48 శాతం

న్యూఢిల్లీ, జూన్ 12:

ప్రసుత ఇరాన్‌లో నివసిస్తున్న నలుగురు బ్రిటిష్ పౌరులను ఎలిజబెత్ రాణి సత్కరించారు. వారిపేరు జేమ్స్ సోథర్ డిల్లి కాంప్‌బెల్, రాబిన్ ఇంగ్లిష్, అమర్‌కుమార్ గంగూలీ, కుమారి హెలెన్ బిట్రిస్ హిగిన్స్.

కాశ్మీర్ బిల్లును గవర్నర్ నిరాకరించే సూచన

న్యూఢిల్లీ, జూన్ 12:

జమ్ము కాశ్మీర్ శాసనసభ ఇటీవల మోదించిన వివాదాస్పదమైన బిల్లు విషయంలో తనకు తోచిన నిర్ణయాన్ని చేసే స్వేచ్ఛను ఆ రాష్ట్ర గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూకు ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఈ బిల్లు పార్లమెంటు పరిధిలోనే వుందంటూ తిరిగి వచ్చి కాశ్మీర్‌లో సరవడటానికి బిల్లు కల్పిస్తుంది

ఈ బిల్లుపై గవర్నర్ శ్రీ నెహ్రూ కేంద్ర నాయకులతో సంప్రదించి, సీనియర్ ప్రభుత్వ అధికారులతో మరి చర్చించి ఆ పిదప ఆలోచించి ఉచితమని తోచిన నిర్ణయాన్ని చేయవలసిందిగా కేంద్రం ఆయనకు సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది.

బిల్లు గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రక్షణ మంత్రి శ్రీ జైల్‌సింగ్, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. చతుర్వేది, ఇతరులతో శ్రీ నెహ్రూ చర్చించారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధము, చట్ట విరుద్ధము అయిన కారణంచేత గవర్నర్ దీని గురించి మరో సారి రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి, బిల్లు ప్రమోదంగురించి పట్టు పట్టవద్దని కోరగలరని తెలుస్తోంది.

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఢిల్లీ అధికారులతో చర్చలు ముగించుకుని శ్రీ నెహ్రూ కాశ్మీర్ తిరిగి వెళ్ళారు. ఈ బిల్లును తనకు పంపించిన రాజకీయ రాజ్యాంగపరమైన అంశాలను, శాసన సంబంధమైన పరిపాలనా సంబంధమైన అంశాలను శ్రీ నెహ్రూ క్షుణ్ణంగా చర్చించారు. ఈ బిల్లు రాజ్యాంగానికి విరుద్ధమని జాతి ప్రయోజనాలకు ఏ మాత్రం దోహదం చేయదని కేంద్రం భావిస్తున్నట్లు శ్రీ నెహ్రూకు చెప్పడం జరిగింది. ఆర్థికపరమైన అంశాలకు సంబంధించి ఈ బిల్లు రాజ్యాంగ బద్ధంగా లేదని ఆయన సలహా ఇచ్చారు.

ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధము, చట్ట విరుద్ధము అయిన కారణంచేత గవర్నర్ దీని గురించి మరో సారి రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి, బిల్లు ప్రమోదంగురించి పట్టు పట్టవద్దని కోరగలరని తెలుస్తోంది.

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ మధ్య శ్రీనగర్ వెళ్ళినప్పుడు ఆయన కూడా షేక్ అబ్దుల్లాతో దీని గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ బిల్లును తనకు పంపినది మత సంబంధమైన కారణాలవల్ల కాదని అల్లర్లకు కాశ్మీర్‌లోని ప్రజలు తిరిగి పడ్డ, పడిపోయిన తారి కుటుంబాలను పట్టుకు తిలను కోవడమనని. కాశ్మీర్‌లో స్థిరపడ పడ్డవని, గతంలో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టు కోవడానికి ఈ బిల్లును చేయడం జరిగిందని షేక్ అబ్దుల్లా రాష్ట్రపతికి చెప్పారు దీని గురించి ప్రధానమంత్రితో చర్చించి పరిష్కార మార్గాన్ని సాధించుకోవాలి తప్ప కేంద్రానికి రాష్ట్రానికి మధ్య దీనివల్ల సంఘర్షణ రాకూడదని రాష్ట్రపతి సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది

శాసనసభ ఈ బిల్లును ఆమోదించే ముందు తమను సంప్రదించలేదని డేయాంగ శాఖవారు రాష్ట్ర గవర్నర్‌కు తెలియజేశారు.

మంత్రిగారి బంధువుల పిల్లలకోసం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ అవస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12:

మంత్రి శ్రీరవీంద్రనాయక్ బంధువుల పిల్లలకు హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌లో సీటు ఇప్పించడానికిగాను ఇంటర్ గిరిజన బాలురకు రెండు నెలలనుంచి ప్రవేశం నిరాకరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

పబ్లిక్ స్కూల్‌లో హాస్టలు, బోర్డింగ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం, ఎడుగురు గిరిజన బాలుర జాబితాను గిరిజన సంక్షేమశాఖ డెప్యూటీ కార్యాలయం నుంచి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాలకు పంపించారు. వీరి హాస్టల్ ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది. ఈ ఏడుగురు బాలురను మొదట తరగతిలో చేర్చుకోవడానికి ఏప్రిల్ 15వ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు.

ప్రతి ఏడాది గిరిజన సంక్షేమ శాఖ పంపిన గిరిజన బాలురకు ప్రవేశ పరీక్షలు నిర్వహించి, మార్కు లేదే ఫలితాలు ప్రకటిస్తారు. కాని ఈ ఏడాది పరీక్షలు ముగిసి రెండు నెలలు గడిచినా, స్కూల్ తెరవడానికి కేవలం రెండు రోజులే గడువున్నా ఇంకా పరీక్షల ప్రకటించలేదు.

ఇకపోతే, ప్రవేశపరీక్షలు రాయని, స్కూల్‌లోని మరో ఇద్దరు పిల్లలకు స్కూల్‌లో హాస్టల్‌లో ప్రవేశం ఇవ్వడానికి అనుమతించవలసినదిగా కోరుతూ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇటీవల గిరిజన సంక్షేమ శాఖకు లేఖ రాశారు. అంటే ఆ విధంగా ఈ ఇద్దరికీ హాస్టలు స్కాలర్ షిప్ ఇవ్వాలని ప్రిన్సిపాలు సిఫారసు చేశారు.

ప్రిన్సిపాల్ చేత భూగర్భజల శాఖ మంత్రి శ్రీ రవీంద్ర నాయక్ ఈ లేఖ రాయించినట్లు తెలుస్తున్నారు. ఆ ఇద్దరు పిల్లలు శ్రీ నాయక్ బంధువులు. ఒకరు మంత్రి సొంత తమ్ముడు కాగా, మరొకరు స్వంత బావమరిది అని తెలిసింది. జనవరిలోనే మహారాష్ట్ర ఆక్కడ అతను చెందిన కులం కింద లెక్క. లంబాడా, మధురా తెగ వారిని మన రాష్ట్రంలో గిరిజనులుగా పరిగణించినా, మహారాష్ట్రలో వారిని చెందిన కులాలుగానే లెక్కిస్తారు. మహారాష్ట్రనుంచి వచ్చిన ఈ కులాలవారిని మన రాష్ట్రంలో కూడా చెందిన కులాలవారిగానే పరిగణిస్తారు.

ఈ ఇద్దరు పిల్లలలో ఒకరికి గిరిజన సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌తో ఉచిత హాస్టల్ సౌకర్యం లభిస్తే అది చట్ట విరుద్ధం అవుతుంది.

ఈ ఇద్దరికి హాస్టల్ సీటు దొరికే అవకాశం లేనందున, పరీక్ష రాసిన మిగతా గిరిజన బాలుర పరిస్థితి ప్రకటించడం వాయిదా పేశారు.

పరిణామాలు ప్రకటించేటు చేయడానికి కొందరు గిరిజన నాయకులు ప్రయత్నించగా, జూన్ 9 న ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ హామీఇచ్చి ఆపటం చేయలేదని ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ తాలూకా ఇంజారా పేరా సంఘ అధ్యక్షుడు శ్రీ భిక్కూ అడే చెప్పారు. ప్రతి ఏడాది అడుగుడు గిరిజన బాలురకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశం ఇస్తున్నారు. ఆ స్కూల్‌లో ప్రస్తుతం 71 మంది గిరిజనులు చదువుతున్నారు. ఈ ఏడాది గిరిజనులకు అడ్మిషన్లలో జాప్యం చేసి, సీటు నిరాకరించేటు వున్నారని శ్రీ అడే ఆందోళనవ్యక్తంచేశారు. వీరికి ప్రిన్సిపాల్‌తోపాటు మంత్రి శ్రీ రవీంద్ర నాయక్ కూడా బాధ్యత వహించాలని అన్నారు.

గిరిజనేతరులు దొంగ సర్టిఫికేట్లతో గిరిజనులుగా చలామణి అవుతూ అసలు గిరిజనులకు అవకాశం లేకుండా చేయడం అవసరమని మంత్రి తానే స్వయంగా గిరిజనేతరులకు సీటు ఇప్పించి, గిరిజనులకు లేదనేట్లు చేయడం అన్యాయమని, గర్హణీయమని ఆయన అన్నారు.

హాస్టలు సీట్లు గిరిజన రంగాలనుంచి వచ్చిన పిల్లలకోసం తప్ప, హైదరాబాదులో చదవిస్తున్నవారి పిల్లలకోసం కాదని ఆయన అన్నారు. మంత్రి బంధువులు మంత్రికిచ్చిన ప్రభుత్వ భవనంలో వుంటూ చదువుకోవచ్చని, న్యాయంగా పరీక్షరాసినవారు వరంగల్లోవుండాలంటే అనేకస్థలాలవుడే గిరిజన బాలురకే హాస్టలు ప్రవేశం ఇవ్వాలని శ్రీ అడే సూచించాడు.

మెదక్ జిలా గ్రామంలో 1400 ఎకరాల్లో పారిశ్రామికవాడ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12:

మెదక్ జిలా పాషం మేలారంలో 1400 ఎకరాలలో పారిశ్రామికవాడను నిర్మించడానికి పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ గ్రామం పటాన్ చెరువుకు 8 కిలో మీటర్ల దూరంలో వుంది. ఈ ప్రాంతం పెనుకిబడిన ప్రాంతం కావడంవల్ల పరిశ్రమలను నెలకొల్పేవారికి రాయితీలు లభించగలవనీ, అందువల్ల యీప్రాంతంలో త్వరలో ఎక్కువ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందనీ భావిస్తున్నారు.

మెదక్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి అనుకూలమైన పథకాలలో ఇది ఒకటి. పాషంమేలారం గ్రామంలో పారిశ్రామికవాడను ఏర్పాటు చేయడంపై ఇప్పుడు సర్వే పూర్తయింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారు లేఔట్ తయారు చేస్తున్నారు. మొదట 400 ఎకరాలలో ఏర్పాట్లు చేస్తారు. ఈ లేఔట్ తయారీకి పదిరోజులకంటే దాదాపు 30 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

కొంత పెద్దఎత్తున పరిశ్రమలను నెలకొల్పేవారికికూడా యీ వాడలో అవకాశాలు ఉంటాయి. వారికి అవసరాలను బట్టి ఇరవయి ఎకరాలవరకు భూమి యిస్తారు. అక్కడ నివ్వబోయే కావలసిన గృహాల నిర్మాణానికికూడా వారు ఏర్పాట్లు చేస్తారని తెలుస్తోంది.

మదతుకై ఆరాఫత్ విజ్ఞప్తి

బీరూట్, జూన్ 12

లెబనాన్‌పై ఇజ్రాయెలీ దురాక్రమణను ప్రతిఘటిస్తూ పాలస్తీనా, లెబనాన్ వీరులు సాగిస్తున్న వీరోచిత యుద్ధానికి మద్దతు ఇవ్వవలసిందిగా పాలస్తీనా విమోచన సంస్థ అధ్యక్షుడు శ్రీ యాసర్ అరాఫత్ అన్ని మిత్ర దేశాలకూ, ముస్లిం దేశాలకూ విజ్ఞప్తి చేశారు.

ఇస్లామిక్ కాన్ఫరెన్సు ఆర్గనైజేషన్ ప్రస్తుత అధ్యక్షుడు, సౌదీ అరేబియా రాజు ఖాలిద్ బిన్ అబ్దుల్‌కు ఒక సందేశం పంపుతూ, ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధాన్ని అంతమొందించేందుకు ముస్లిం దేశాలన్నీ తమ పంతు బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు.

సమితిపై ఆరోపణ

పాలస్తీనా విమోచన సంస్థ రాజకీయ విభాగం అధిపతి శ్రీ ఫరూక్ కద్దూమి ఒక దుబాయ్ పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ, లెబనాన్‌లోకి ఇజ్రాయెల్ చొచ్చుకుపోవడానికి వీలుగా ఐక్యరాజ్య సమితి దళాలు తప్పుకున్నాయని ఆరోపించారు.

సమితి దళాలు ఇలా చేయడం ఇదే మొదటిసారికాదని, 1976 సంవత్సర యుద్ధసమయంలో కూడా వారు తప్పుకున్నారని ఆయన అన్నారు. మంత్రి బంధువులు మంత్రికిచ్చిన ప్రభుత్వ భవనంలో వుంటూ చదువుకోవచ్చని, న్యాయంగా పరీక్షరాసినవారు వరంగల్లోవుండాలంటే అనేకస్థలాలవుడే గిరిజన బాలురకే హాస్టలు ప్రవేశం ఇవ్వాలని శ్రీ అడే సూచించాడు.

ఓటర్ల వైఖరిలో మార్పు

న్యూఢిల్లీ, జూన్ 12:

ఇటీవలి ఎన్నికల ఫలితాలు, ఓటర్ల వైఖరిలో కొత్త ధోరణిని సూచిస్తున్నాయని, బహుశా 1967 నుండి నాటి పరిస్థితికి దేశం మరల వచ్చిందని జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ కృష్ణ హెగ్డే చెప్పారు.

పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో సభ్యులకు అందజేసిన ఒక పత్రంలో శ్రీ హెగ్డే ఈ అభిప్రాయం వెలిబుచ్చారు

అపారమైన పనదుడ్డు, ప్రధాని శ్రీమతి గాంధీ ప్రచారం చేసినా ఎన్నికలు జరిగిన 441 అసెంబ్లీ స్థానాల్లో 135 ఏడు లోక్ సభ స్థానాల్లో కేవలం మూడింటిని మాత్రమే కాంగ్రెస్ (ఐ) గెలుచుకున్నది. కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం పని తీరు పట్ల ఇది ప్రజలు నిర్ద్వంద్వంగా ప్రకటించిన అసమ్మతి - అని శ్రీ హెగ్డే పేర్కొన్నారు.

కేరళలో కాంగ్రెస్ (ఐ) మూడు సీట్లు అధికంగా గెల్చుకున్నది. ఎన్నికల బెంగాలీలో 29 సీట్లు సంపాదించింది. హర్యానాలో 1980 సం॥ లో 32.55 శాతం ఓట్లు రాగా ఈసారి 37.82 శాతం ఓట్లు వచ్చాయి. హిమాచల్ ప్రదేశ్ లో 1980 సం॥ లో కాంగ్రెస్ (ఐ) కి 52.16 శాతం ఓట్లు రాగా, ఈసారి 42.62 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి.— అని శ్రీ హెగ్డే వివరించారు.

హిమాచల్ ప్రదేశ్‌లో మూడు స్థానాల్లో, హర్యానాలో పది స్థానాల్లో కాంగ్రెస్ (ఐ) గెలిచిన ప్రతిపక్షాలకు పడ్డ ఓటు జనతా అని, లోక్‌దళ్, కి. జె. ఎ. జనతా కలిసి పోటీ చేసి నట్లయితే ఈ రెండు రాష్ట్రాల్లో వారికి మెజారిటీవచ్చుండేదని శ్రీ హెగ్డే అన్నారు.

మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోని వామపక్ష బెంగాలీలో మన విజయం సాధించినా, కేరళలో ఎల్‌డీఎఫ్ ఎదుటనికి కాంతి, భద్రతల పరిస్థితి అసంతృప్తి తీరంగా వుండటం కారణమని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికపై సిగపట్లు

న్యూఢిల్లీ, జూన్ 12:

రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయంపై కాంగ్రెస్ (ఐ), ప్రతిపక్షాలు పోరు మంగళ వారంలో పేయపెంగా సమావేశం అవుతున్నాయి. అందరికీ ఆమోదయోగ్యమయిన అభ్యర్థిని నిర్ణయించాల

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మినరల్ & కెమికల్ టెస్టింగ్ లేబొరేటరీ
ఇండస్ట్రియల్ ఎస్టేటు, కడప-516004
ఫోన్: 2187 నెం.
మినరల్, మినరల్ ప్రాడక్ట్సు మరియు కెమికల్సుల టెస్టింగుంకొరకు,
మినరల్ ఆధారిత పరిశ్రమ నలహాల కొరకు —
సంప్రదించండి :— డిప్యూటీ డైరెక్టర్,
మినరల్ అండ్ కెమికల్ టెస్టింగు లేబొరేటరీ,
ఇండస్ట్రియల్ ఎస్టేట్, కడప—516004.
★
కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్, హైదరాబాద్

DIPR No. 1091/Advt/C2/8..

నేడే చూడండి నేడే చూడండి
నేడు 4 ఆటలు: 11—15 2—30 6—00 9—00
అలంకార్, మీరా డీలక్స్: 11.00 2.00 6.00 9.00
శ్రీదేవి, శోభన: 11—45 2—45 6—30 9—30

సంధ్య 35ఎంఎం అలంకార్ మీరా డీలక్స్
ఎ/సి—హైదరాబాద్ ఎ/సి—సికింద్రాబాద్ ఎ/సి—కైరతాబాద్
శ్రీదేవి ఎ/సి— చిక్కడపల్లి శోభన — బాలనగర్
నవీన్ వరంగల్ అశోక్ (హనుమకొండ) (రోజూ ఉదయం ఆటలు) నర్తకి ఎ/సి. ఖమ్మం
అడ్వాన్స్ బుకింగ్:— అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం. వరకు గలదు.
— నైజాం: శ్రీ కాంతాకృష్ణ ఫిలింస్ రిలీజు.

నేడే చూడండి నేడే చూడండి
నేడు 4 ఆటలు

శ్రీ వినయలక్ష్మీ ప్రొడక్షన్స్ సమర్పించు జెమినీ ఆర్ట్ పిక్చర్స్
రాధమ్మ మొగుడు కలర్
దర్శకత్వం: సి.యస్.రావు. నిర్మాత: పోలిశెట్టి రామమోహన్
వెంకటేశ 70ఎంఎం ఎ/సి—హైదరాబాద్ మీరా ఎ/సి—కైరతాబాద్
ఉ. 11—00 2—15 6—00 9—00
తిరుమల ఎ/సి—చాదర్‌ఘాట్ చిత్రాంజలి సికింద్రాబాద్
ఉ. 11—45 3—00 6—45 9—45
14—6—82 నుండి లత ఎ/సి—నాంపల్లి (రోజూ ఉ. 11 గంటలకు)
కాకతీయ 35ఎంఎం రాఘవ మహల్
వరంగల్ ఖమ్మం
అడ్వాన్స్ బుకింగ్:— ప్రతి ఆటకు ఒక గంట ముందుగా అన్ని థియేటర్లలోనూ టిక్కెట్లు ఇవ్వబడును.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

స్వయంవరం — బాలాజీ
కోరుకున్నమొగుడు — అనంత్, కాం, సత్యం 70, కోటార్క్ 70, వాసంత్
రంగూన్ రాజా — సత్య
కొండవీటి సింహం — జాన్
టిక్ టిక్ టిక్ — విమల్
జస్టిస్ చౌదరి — తారకరామా, రాజేశ్వర్,
కలహాల కాపురం — సుదర్శన 35, కాలగు సంగారాజు — దేవి 70, అంజలి
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య — శాంతి,
విష్వవశంఖం — సంధ్య 70,
అడవిరాముడు — సంగం
శ్రీకృష్ణావతారం — నర్తకి
కలియుగ పాండవులు — సాగర్
తండ్రీకొడుకుల సవాలు—సుదర్శన్ 70 శేషమహల్ కమలి
శుభలేఖ — సంధ్య 35, అలంకార్, మీరాడీలక్స్ శ్రీదేవి, శోభన
రాధమ్మ మొగుడు — వెంకటేశ, మీరా, తిరుమల, చిత్రాంజలి

హిందీ:

ది గ్రేట్ గంబ్లర్ — రీగల్
రాజ్‌పుట్ — వరమేశ్వరి, రామ్, సదరాజ్, సుదా 35.
బదలే కి ఆగ్ — ప్రభాత 70
విక్రాంతి, అల్కా, ఆనంద్, నాగిన్ — శ్రీరమణ
త్రిశూల్ — మినీపాలెస్
దూరి కా పూల్ — లత
సనక్ హమారి — మహేశ్వరి, మంజు, సురాజ్
షాకిర్ — వర్ హీన్ 70
అంగూర్ — నవరంగ్
చోర్ ప్రేమీ—వెంకటరమణ — 70
సనమ్ తేరీ కసమ్ — రాయల్,
ఉమ్రావ్ జాన్ — దిలీప్
హోలీ కి సజా — అశోక్
హోలీ కి రాత్ — అమ్జాద్
రజియా — రాజాదీప్స్
అనిగన్ కి కాలి — రామకృష్ణ 35
అశాంతి — రాజకృష్ణ 70, ప్రభాత్ 35, ప్రశాంత్, అశ్రు, స్కైలాబ్, అంబ, గౌరి
సుజ్జార్ జిందాబాద్ — పద్మావతి
నవ్ నవ్ బన్‌కర్ కౌన్ — నవోహర్
ఉస్తాది ఉస్తాద్ సే — సుభాష్
దోస్తానా — యశోధర
లోటీ కపడా అవుర్ మకాన్ - మినర్వా
జిందగి — శిల్పన
కర్తవ్య — సుధాదీలక్స్
త్రిశూల్ — ప్రకాశ్

ఇంగ్లీషు:

ది మాన్ విత్ ది గోల్డన్ గన్ — అమరావతి (ప్రతి రాత్రి 9—15 గం.)
రారీ — సప్న 35
జులుదాన్ — టివోలి
నూవరి మాన్ II — సంతోష్ 70
విన్ అప్ వ్యూరీ — లోర్
ఐ యామ్ ఫార్ హిప్పోపోటమస్ — పాణ్డా
డైలాప్పింగ్ — శ్రీనివాస-35
కిల్లర్ స్పై 009 — లిబర్టీ
కేట్ ప్రమ్ బెటర్ స్పేస్— అమరావతి
ది మాన్ విత్ బోగర్ట్ ఫేస్ — నేర్లింగ్ 35
బిస్పీలవ్ — షాహిన్
జాస్ — సంగీత్
సీక్రెట్ ఏజెంట్ నూబర్.7 కాలింగ్ కైరో - డ్రీంలాండ్

మలయాళం:

ఆ అవి యు — కైరకూషక్

ఉదయం సినిమాలు

తెలుగు:

కలియుగ పాండవులు—సంధ్య70 మినర్వా.
అండమాన్
మానవుడు దానవుడు — కల్పన
గుడిగంటలు — పద్మావతి
శ్రీ లక్ష్మీవిలాసం — సంధ్య 70
పట్టుల మొగుడు
వల్లెటూరి పెళ్ళాం — వెంకటరమణ 70
దొరికొక్కడు — రాజేశ్వర్
రంగూన్ రాజా — దేవి 70
కండిపోటుసింహం — పారదైజ్
మునలోడికి దినరా పండుగ — కిశోర్
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య — లత
గృహప్రవేశం — సంగం. అంజలి, నర్తకి.
బలేతమ్ముడు — శాంతి
మల్లెనందిరి — సుదర్శన్ 35
ప్రేమాభిషేకం — శ్రీనివాస35
బాలనాగమ్మ — అలంకార్
జైసంతోషి మాత — సంధ్య 35, అమరావతి
మగాడు — విక్రాంతి
సెక్రటరీ — సత్యం 70
డాక్టర్ చక్రవర్తి — సుభాష్

హిందీ:

మజ్జార్ జిందాబాద్ — నవరంగ్, సంగీత్
జైసంతోషిమా — మహేశ్వరి 70
అజనబీ — జమ్జాద్
బాబార్ — సంతోష్ 70, సదరాజ్
అంగూర్ — మంజు
పాయల్ కి ఝంకార్ — దిల్‌షాద్

ఇంగ్లీషు:

జీవన్‌ధారా — రాయల్
అర్మాన్ — నవ్య
ఘమండీ — అశోక్
అవరాధ్ — వర్‌హీన్ 70
బగుళ భగత్ — ప్రభాత్ 70
సజల్ — పరమేశ్వరి

తమిళం:

పదుమైయిని విరం శిపస్సు—ఆనంద్ సత్య
అవర్ కావియం — పాణ్డా
టిక్ టిక్ టిక్ — టివోలి, లిబర్టీ

మరాఠీ:

అస్లాసవరసకోగాబాయి — మనోహర్

ఇంగ్లీషు:

ది బుల్లెట్ ట్రైన్ — సంగీత్ (1.45 P.M.)

వేయిమంది బ్రిటిష్ సైనికుల గలంతు: నౌకలు ధ్వంసం

బ్యూనస్ ఎయిర్స్, జూన్ 12:

తూర్పు ఫాక్‌లాండ్స్ దీవులలో జరిగిన తాజాపోరాటాలలో 1000 మంది బ్రిటిషులు మరణించారని అయినా పోర్ట్‌స్టాన్లీ చుట్టూగల తమ స్థావరాలకి అంటి పెట్టుకుని వున్నారని విశ్వసనీయ వర్గాలవారొకరు తెలిపారు. మష్షుంట్ కెంట్ నుంచి సైన్యాలను ఉపసంహరిస్తుండగా జరిగిన పోరాటాలలో బ్రిటన్‌కు ఎక్కువ నష్టాలు కలిగాయని చెప్పారు.

ఫాక్‌లాండ్స్ తగాదా పాశ్చాత్య రాజ్యాల మధ్య పెద్ద చీలికకు కారణం కాగలదని స్పానిష్ ప్రధానమంత్రి శ్రీ లియోపోల్డ్ కాల్వోసోటెలో హెచ్చరించారు. బాన్‌లో వారి రాజ్యాల సమావేశంలో మాట్లాడుతూ అర్జెంటినా (అర్జెంటీనా) బ్రిటన్ ఆధిపత్యం ప్రస్తావించారు ఈ వర్గాల వరయినదికారణ సూచించారు స్పెయిన్ వాటోలోచేరి 12 రోజులయింది స్పెయిన్‌లో తిలవు కుని నాలోనధ్యక్షత్వం 16 లయింది.

పోర్ట్ సాన్లీపై దూసుకు వస్తున్న బ్రిటిష్ సైన్యంపై అర్జెంటీనా శతఘ్నులు గర్జించి కలిగించాయి. భారీ నష్టాలు కలిగించాయి. 8 గంటల సేపు పోరాటం సాగింది. అర్జెంటీనా కమాండరులు వలితంగా బ్రిటిష్ సైన్యం పురో రెండువారాల వరకు రణరంగానికి తుది దండయాత్రకు సిద్ధ పడిజలదని అర్జెంటీనా సైనిక ప్రవీణులు భావిస్తున్నారు.

ఒక యుద్ధనౌకను ముంచివేశామని, మరో మూడు నౌకలను నష్టపరిచామని అర్జెంటీనా ప్రకటించింది.

అర్జెంటీనా కమాండరుల వలితంగా బ్రిటిష్ సైన్యం తీవ్రనష్టాలకు గురయిందని లండన్‌లో బ్రిటిష్ అధికారులు తెలిపారు. కచరాలు చెప్పలేదు, అనుకున్నదాపికంటే ఎక్కువనష్టాలే కలిగాయని అంగీకరించారు.

అక్కడలో నౌక సర్ గలాహాడ్ మరో నౌక సర్ ట్రిస్ట్రాం రెండూ అర్జెంటీనా దాడుల వలన చాలా దెబ్బతిన్నాయి. వాటిని నావికులు వదిలివెళ్ళిపోయారు సరి గిలాహాడ్ ముణిగిపోయింది. నౌకల మంచి మంటలు చాలాసేపటి లేచాయి. గలాహాడ్ నౌకలో ఇన్నవోదకులలో నాలామంది హాంగ్‌కాంగ్ వైద్యులు.

పోప్ ప్రయాణం

పోప్ జాన్ పాల్ ఆర్జెంటీనా "శాంతియాత్ర"గా బయలుదేరి వెళ్ళారు బ్రిటన్‌కు 15 రోజులక్రితం వెళ్లినపుడు కూడా శాంతి సామరస్యాల పండితాన్నే బోధించారు.

బ్రిటిష్ సైన్యంలో పనిచేసే గూర్ఖాలను వెనక్కి పిలిపించే అధికారం నేపాల్‌కు లేదని ఖట్మాండులో ఉన్న నేపాలీ అధికారి చెప్పారు "వారు మా సైన్యంలో లేరు" అన్నారు వారు వచ్చినందు మేరకు బ్రిటిష్ సైన్యంలో చేరారని చెప్పారు.

మరో 30 వేల టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, జూన్ 12:

బహిరంగ మార్కెట్‌లో చక్కెర ధరలు పెరుగుదలను నిరోధించేందుకు మార్కెట్‌లోని మరో 30 వేల టన్నుల చక్కెరను ప్రభుత్వం విడుదల చేసింది.

దీనితో ఈ నెల బహిరంగ విపణిలో అమ్మడానికి విడుదలైన చక్కెర మొత్తం 2 లక్షల టన్నులకు చేరింది. ఇదిగాక లేవీ క్రింద మరో 2,5 లక్షల టన్నుల చక్కెర విడుదలైంది.



గుంటూరు: చౌదరి ఫిలింస్, విజయవాడ • కెఎల్‌ఆర్: కళ్యాణి ఫిలింస్, కెఎల్‌ఆర్ • ఏలూరు: ఉషా పిక్చర్స్, ఏలూరు • కర్నూలు: మురళీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ • ఒంగోలు: రవిశంకర్ ఫిలింబిడ్డ్, ఒంగోలు
ఫోటో: వి.యంగ్, సంతపేట్. తిరుపతి • కైటం: మీనా ఫిలింస్, విశాఖపట్నం

నటులు: ఎన్.టి.ఆర్, శోభన్‌బాబు, సంగీతం: ఎమ్.ఎస్. విశ్వనాథన్ కెమెరా: బాబు ఆజ్మీ
అందించు: నవయుగ సినీ డిస్ట్రిబ్యూటర్స్ ఫిలింస్



2 వ సంఖ్య గుహ వెలుపలి దృశ్యం

బాగ్ గుహల్లో దాగిన అందాలు

నేటి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరానికి 150 కిలోమీటర్ల దూరంలో పశ్చిమ రైల్వే మార్గంలో బాగ్ పట్టణం వుంది. ఈ పట్టణానికి దక్షిణదిశగా 5 కిలోమీటర్ల దూరంలో ఏకశిలా శ్రేణులలో ఈ గుహలు మలచబడ్డాయి. ఇవి మొత్తం 9 గుహలు. అందులో 5 గుహలు పూర్తిగా శిథిలమైపోయాయి. 2, 5 సంఖ్యలుగల గుహల కుడ్యాలపైవున్న వర్ణచిత్రాలు పూర్తిగా అదృశ్యంకాగా 3, 4 సంఖ్యల గుహలలోని చిత్రాలు ఈనాటికి యథాతథంగా చెక్కు చెదరకుండా వున్నాయి. అయితే ఈ గుహలు ఎవరిచే నిర్మించబడ్డాయని చెప్పడానికి నమ్మదగిన ఆధారాలు లేవు. వీటిలోని చిత్రలేఖనాన్ని, శిల్పశైలిని దృష్టిలో వుంచుకొని ఇవి గుప్త యుగంలో అనగా క్రీస్తుశకం 4 నుండి 7 శతాబ్దాల మధ్యకాలంలో మలచబడి వుండవచ్చునని చరిత్రకారుల అభిప్రాయం.

రెండవసంఖ్య గుహలోని నిలువెత్తు బుద్ధ విగ్రహం

మొట్టమొదట 1818 వ సంవత్సరంలో లెఫ్టినెంట్ డాంగర్‌ఫీల్డ్ అనే ఒక ఆంగ్లేయునిచేత ఈ గుహలు కనుగొనబడ్డాయి. ఆయన ఈ గుహలయాలను గూర్చి "ట్రాన్సాక్షన్సు ఆఫ్ ది లిటరరీ సొసైటీ" అనేపత్రికలో వ్రాసి వాటిని వెలుగులోకితెచ్చాడు. ఆ తర్వాత 1824లో డాక్టర్ ఇంపే వీటిని దర్శించి "ఇన్నర్ ఆఫ్ ది బాంబే బ్రాంచి ఆసియాటిక్ సొసైటీ" అనే పత్రికలో విపులంగా వివరించాడు. అప్పటినుంచి క్రమక్రమంగా అనేకమంది కళాపిపాసులయిన ఆంగ్లేయులు, స్వదేశీయులు వీటిని తిలకించి, కుడ్యాలపై వున్న వర్ణచిత్రాలతోపాటు అనేక వ్యాసాలను వివిధ పత్రికల్లో ప్రచురించి జగద్విఖ్యాతం చేసారు.

ఈ గుహలు బౌద్ధభిక్షువులు నివసించడానికి తొలిచింపబడ్డాయి. ప్రార్థనలు, సభలు సమావేశాలు ఈ గుహలలో జరిపేవారు. 2 వ సంఖ్య గల గుహచుట్టూ చిన్నచిన్నవి ఇరవై గదులున్నాయి. ఈ గదుల సంఖ్యనుబట్టి వీటిలో 20మంది బౌద్ధభిక్షువులు నివసించేవారని తెలుస్తుంది. మధ్యలో రెండు వరసలు స్థంభాలు తొలిచిన ఒక పెద్ద మండపం వుంది. స్థంభాల చుట్టూ మెలితిరిగిన గీతలు మలచబడి వున్నాయి. మండపం మధ్యలో నిలువెత్తు బుద్ధ విగ్రహం ఎంతో సుందరంగా వుంది. ఈ గుహని పాండవుల గుహ అంటారు. ఇది అన్నింటికంటే ప్రాచీన మైంది. 4 వ సంఖ్య గుహలో బుద్ధ విగ్రహం బదులు బౌద్ధస్తూపం అతి సుందరంగా నిర్మించబడింది. దీనిని బట్టి విగ్రహంతోపాటు స్తూపారాధన కూడ జరిగేది అని తెలుస్తుంది.



బాగ్ గుహల సముదాయం

ఒకటవ సంఖ్యగల గుహను 'గృహం' అంటారు. ఇది ఒక చిన్న చీకటి కొట్టును పోలి వుంటుంది. ఇందులో ఏలాంటి శిల్ప సముదాయంగాని చిత్రలేఖనంగాని లేదు. అయిదవ సంఖ్యగల గుహ భూస్వంగా వుంది. ఇది ఒక సమావేశ మందిరం అయి వుండవచ్చు.

బాగ్ గుహలలోని మూడు, నాలుగు సంఖ్యలుగలగుహలలో మాత్రమే వర్ణచిత్రాలున్నాయి. ఈ రెండు గుహలు సుందరమైన కుడ్య చిత్రాలకు నిలయాలు. ఈ చిత్రాలు అజంతా గుహలలోని ఒకటి రెండు సంఖ్యల గుహల వర్ణచిత్రాలను పోలివుంటాయి. అజంతా చిత్రాలవలే గౌతమబుద్ధుని జీవితానికి సంబంధించిన అనేక వర్ణచిత్రాలు చిత్రింపబడ్డాయి. ఈ చిత్రాలలో అజంతా చిత్రాలకంటే బౌద్ధమత ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. తీవ్రవృద్ధి కలిగినవారై ఆధ్యాత్మిక చింతనలో నిమగ్నులై వున్న మనుష్యులచిత్రాలు ఎక్కువగా ఈ గుహల్లో కనిపిస్తాయి. సింహళంలోని సిగిరియా చిత్రాలు బాగ్ చిత్రాల అనుకరణే.

మూడు, నాలుగు సంఖ్యలుగల గుహలు రెండింటిని కలిపి ఏకంగా 8 గుహలు మలిచినట్లు కనపడుతుంది. ఎ మువలనంటే ఈ రెండు గుహలు సుమారుగా 220 అడుగుల పొడవుగల ఒకే పొడవునా తొలచబడింది. చిత్రలేఖనానికి మూడవ సంఖ్యగల గుహ ప్రఖ్యాతి వహించింది. దీని కుడ్యాలు, పైకప్పు వర్ణచిత్రాలలో పూర్తిగా అలంకరించబడివుంది. కప్పును కొన్ని భాగాలుగా విభజించి ఒక్కొక్క భాగంలో ఒక్కొక్క చిత్రాన్ని గీసి వారి కళా ప్రతిభను చూపారు. పుష్పాలు, లతలు బుద్ధుని జాతక కథలకు సంబంధించిన గల గుహచుట్టూ చిన్నచిన్నవి ఇరవై గదులున్నాయి. ఈ గదుల సంఖ్యనుబట్టి వీటిలో 20మంది బౌద్ధభిక్షువులు నివసించే వారని తెలుస్తుంది. మధ్యలో రెండు వరసలు స్థంభాలు తొలిచిన ఒక పెద్ద మండపం వుంది. స్థంభాల చుట్టూ మెలితిరిగిన గీతలు మలచబడి వున్నాయి. మండపం మధ్యలో నిలువెత్తు బుద్ధ విగ్రహం ఎంతో సుందరంగా వుంది. ఈ గుహని పాండవుల గుహ అంటారు. ఇది అన్నింటికంటే ప్రాచీన చిత్రాలు ఎక్కువగా ఇక్కడ మనకు కనిపిస్తాయి. వీటిలో ఎక్కువభాగం శిథిలమైపోయాయి.

4వ సంఖ్య గుహలోని స్తంభాలంకరణ

రంగమహల్ అనబడే నాల్గవసంఖ్యగల గుహలో వెనుకభాగాన వున్న కుడ్యంమాత్రం వర్ణచిత్రాలతో అలంకరించబడివుంది. గుంపులు, గురపులుగా వెళ్ళే ఏనుగులు, వృషభాలు గుర్రాలను స్వారీచేసే మనుష్యుల చిత్రాలు ఇక్కడ ఎంతో రమ్యంగా చిత్రీకరించారు. ఇవిగాక వివిధ భంగిమలలో కూర్చొనివున్న స్త్రీలచిత్రాలు, తామర కొలనులో బాతు, తామర కొలనులో వృషభాలు చక్కని రంగుల కలయికతో జీవకళ పుట్టిపడేటట్టు చిత్రాలను సృష్టించారు. అందవందాలలో ఇక్కడ చిత్రించబడిన స్త్రీలు అజంతా స్త్రీలను మించివున్నారు. ఎ. మోహ్ పండితుడు చెప్పినట్లు "ఈగుహలలోని కుడ్యచిత్రాల రచనలో అంతరార్థం ఏమైనప్పటికీ, భారతదేశ చిత్రకళా చరిత్రలో మహోజ్వలమైన స్థానాన్ని కలిగివున్నాయి."

సేకరణ :
వరికూటి వెంకట సుబ్బారెడ్డి



4 వ సంఖ్య గుహలోని స్తూపం

నేరస్తుల స్వర్గసీమ

అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం - అందునా మియామీ - సంపన్నులకు టూరిస్టులకు స్వర్గసీమవంటివని పేరెన్నిక గిన్నాయి. అమెరికా హోంశాఖ వారి లెక్కలప్రకారం యీ ప్రాంతం పర్యాటకులకంటే ఎక్కువగా నేరస్తుల స్వర్గసీమగా రూపుదాలుస్తున్నదని పెల్లడవుతోంది. పోయిన సంవత్సరం హత్యల సంఖ్యలో యిది మిగతా అమెరికానంతా తలదన్నింది. ఇక్కడ ప్రతి లక్ష జనాభాకు 70 హత్యల చొప్పున జరిగాయి. టూరిజంవల్ల సమకూరిన ఆదాయం 7000 కోట్ల డాలర్లయితే, మత్తుపదార్థాల దొంగరవాణా మూలంగా 1200 కోట్ల డాలర్లు ఆదాయం చేకూరినట్లు తెలుస్తున్నది. మియామీలోని నాలుగు పెద్ద బ్యాంకులకు యీ మత్తుపదార్థాల వ్యాపారులే అధిపతులుగా వున్నారట. కొంపదీసి రేపు వీరే అమెరికా అధ్యక్ష పదవికి కూడా ఎగబాకరుగదా!



ఆంధ్రపత్రిక

ఆదివారం అనుబంధం

ప్రపంచంలో అనేక చోట్ల గాయపడ్డ, జబ్బుపడ్డ పక్షులకు వైద్యం చేసే ఆసుపత్రులెన్నో వున్నాయి. అయితే కాకాహార పక్షులకు మాత్రమే వైద్యం చేసే వైద్యశాల ఢిల్లీలో మాత్రమే వున్నది. 1926 సంవత్సరంలో ఢిల్లీలోని చాందినీ చౌక్ దగ్గరలో వున్న "దిగంబర్‌లాల్ జైన్ మందిర్"లో కొందరు జైన మతస్తులు ఈ ఆసుపత్రిని పెట్టారు. గాయపడి, నిస్సహాయ స్థితిలో ఉన్న "కాకాహారాన్ని భుజించే పక్షుల"కు ఇందులో చికిత్స జరుపుతారు.

ఈ వైద్యశాలలో సేవలో అధికంగా పక్షులు చేర్చబడుతున్నాయి. వడదెబ్బ తగిలేది ముందుగా పక్షులకే/కదా! అయితే చలికాలంలోనూ కొన్ని పక్షులు ఈ ఆసుపత్రికి వస్తునే ఉంటాయి.

ఈ వైద్యశాలలో రెండు ప్రధాన వార్డులున్నాయి. అంటువ్యాధులున్న పక్షుల కొరకటి, తక్కిన వాటికి వేరొకటి. వ్యాధి ముదిరిన పక్షులను ప్రత్యేక వార్డులలోకి పంపుతారు. నాటివ్యాధి కొద్దిగా సడలుమయిన తరువాత వాటిని జనరల్ వార్డులో చేరుస్తారు.

వడదెబ్బ తగిలి ప్రమాద స్థితిలో ఉన్న పక్షుల్ని ముందుగా చల్లటి వాతావరణమున్న చీకటిగదుల్లో ఉంచుతారు. అందువల్ల వడదెబ్బ బారినుండి త్వరగా కోలుకొంటాయి.

వ్యాధిగ్రస్తమైన పక్షి పిల్లల్ని చేర్చుకోవటానికి వేరే వార్డు ఉంది. పెద్ద పక్షులవల్ల వాటికి ఎలాంటి హాని కలగకుండా రక్షణ కల్పించేందుకు ఈ ఏర్పాటు చేయబడింది.

ఈ ఆసుపత్రిలోని పక్షి రోగులలో చిలుకలు, పావురాలు ఎక్కువ. తెల్లటి, బూడిదరంగు పావురాలతో ఆసుపత్రి ఎంతో కోలాహలంగా ఉంటుంది. ఈ వైద్యశాల రెండో అంతస్తులో పూర్తిగా వ్యాధి నయమైన పక్షులుంటాయి, స్వేచ్ఛకోసం ఎదురుచూస్తూ వాటిచుట్టూ పెద్ద జనుప వల అమర్చబడి ఉంటుంది.

ప్రతి ఆదివారం స్వస్థత చెందిన పక్షుల్ని స్వేచ్ఛగా వదిలి వేస్తుంటారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా ఈ సంస్థ మేనేజరు నిర్వహిస్తాడు.

--శ్రీ నగేష్

అతి భద్రంగా చాలా చురుకుగా పనిచేస్తారు "హమాలీలు"

"హమాలీలు"

రైలుబండ్లు, లారీలు లేకపోతే సరుకులు కదలవు అంటారు ... మరి ముఠా కూలీలు లేకుండా ఆ లారీలు, యీ రైలుబండ్లు కదుల్తాయా? ... "హమాలీ" అన్న మాటను 'ముఠా' కూలీకి బదులుగా చాలా కాలంగా వాడుతూవున్నా యెంతోమందికి 'హమాలీలు'అంటే తెలియదు.. వీళ్లకి విజయవాడలో మూలపురుషుడు సయ్యద్ అప్పలస్వామి. శ్రీ అప్పలస్వామిని ఒక తెలుస్తాయి.



రైళ్లదగ్గర హమాలీలు పనిచేస్తున్నవారు

విజయవాడలో వివిధ మార్కెట్లలో ముఠా కూలీలుగా పనిచేసే వాళ్ల సంఖ్య దాదాపు 10,000 పైనే వుంటుంది. వీళ్లలో అనేక గ్రూపులు, సంఘాలు వున్నాయి. వీళ్లకి దేశంలోని ప్రముఖ నివిధ రాజకీయ పార్టీలతోకూడా సంబంధాలుంటాయి. వీళ్లకి వారాళ్ళకి వీళ్ళకి జీతాలు బాగానే ఉంటారు.

కేవలం ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలలో పని చేసే ముఠాలు పదివరకు వుంటాయి. వీళ్లలో హమాలీయ్యముఠా, చెప్పుగురుపులు ముఠా, కొండారెడ్డిముఠాలు, సుగరు ముఠాల్లో కెల్లా పెద్దవన్న మాట. హమాలీయ్యముఠాలో 70 నుంచి 80 మంది ముఠాకూలీలవరకు చెప్పుగురుపులముఠాలో 150 మంది కూలీలు, కొండారెడ్డి ముఠా లేదా సరాసరి ముఠాలో 60 మంది కూలీలు వున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కంపెనీల్లో పని చేసేముఠా వాళ్లకి, బయట మార్కెట్లో పనిచేసే ముఠాకూలీలకు ఎంతోతేడావుంది. ట్రాన్స్‌పోర్ట్ కంపెనీల్లో ముఠా కూలీలందరికైనా వోమేస్త్రి వుంటాడు. అతన్ని ముఠా మేస్త్రి అని పిలుస్తారు. ఆముఠాకి సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఈ ముఠా మేస్త్రిదే తుది నిర్ణయం అన్నమాట. ఈ ముఠా మేస్త్రి యొక్క ఆదాయవిధానం వంశపారంపర్యంగా

(మిగతా 8వ పేజీలో)

అంచెలంచెలుగా లారీమీద సరుకు 'గోడ' కట్టినట్లు ఎక్కిపోతుంది. ఇది ముఠా కూలీల ప్రత్యేకత.

కొత్తరకాల వ్యాధులు

పాశ్చాత్య దేశాలలోని డాక్టర్లు అనేక రకాల కొత్త వ్యాధులను ఎదుర్కోవలసి వస్తున్నదని స్విస్ వైద్య పత్రిక "ఫార్మా ఇన్ఫర్మేషన్" రాస్తున్నది. ఇందులో "టెలివిజన్ బ్రాంకోసిస్" ఒకటి. టి. వి. ముందు అదే పనిగా కూచోవడంతో కాలిలోని రక్తనాళాలు దెబ్బ తింటున్నాయి. అందువల్ల రక్తం గడ్డకట్టుకపోయి, సాధారణ శరీర చలనాలకు ఆటంక మేర్పడుతోంది. అలాగే "జీన్స్ చర్మవ్యాధి" యువకుల్లో ప్రబలుతోందని కూడా యీ పత్రిక తెలిపింది. పట్టి వంటిమీద అతి బిగుతుగావుండే యీ జీన్స్ వేసుకోవడంతో యీ చర్మవ్యాధి సంక్రమిస్తున్నదని తెలుస్తున్నది. ఇక "పంక్ వ్యాధి" అనేది మూడోది. పంక్ అనేది ట్విస్ట్, రాకెన్ రోల్ వంటి డాన్సుల్లో ఒకటి. చాలసేపు వంటిని మెలికలు తిప్పుతూ డాన్సు చేయడంవల్ల కళ్లలో నెత్తురు ఎగదన్నుకు రావడం యీ వ్యాధి లక్షణం. మనిషికి వినోదాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగించాల్సిన టి. వి.లు, డాన్సులు, దుస్తులు వ్యాధి కారకాలవుతున్నాయంటే నాగరికత చెరిలలను చేయడం కాదా? వ్యక్తి స్వేచ్ఛపేరుతో, విపరీతమైన ప్రచారదాడితో యీ వ్యామోహాలను పెంపొందిస్తున్న పాశ్చాత్య సభ్యతా దాడినుండి మనల్ని మనం కాపాడుకోగలుగుతామా, లేదా?

గురజాడవారి జోక్‌లు

శ్రీ గురజాడ అప్పారావుగారి పేరు చెప్పగానే "కన్యాశుల్కం" నాటకం గుర్తొస్తుంది.

గురజాడవారి ఆప్త మిత్రుల్లో తాతాచార్యులనే మరో రాజోద్యోగి ఉండేవారు. ఒకసారి తాతాచార్యులుగారు అనుకోకుండా ఢిల్లీ వెళ్లాల్సి వచ్చిందట. అక్కడ అప్పటికే ఆరోగ్యదృష్ట్యా గురజాడ అప్పారావుగారున్నారు. అక్కడ అమితమైన చలి. మంచి స్నేహితులుగదా అని అప్పారావుగారు తాతాచారిగారికి తన దగ్గరున్న కొన్ని ఉన్ని కంబళీలను ఇచ్చి అప్పారావుపై పోలుస్తూ

"తినటానికి లడ్డిచ్చేధర్మ అప్పారావ్
కప్పటానికి దుప్పట్లిచ్చే ధర్మ
అప్పారావ్"

అంటూ హిందీలో అర్థం వచ్చేట్టు తమాషాగా పాడటం మొదలు పెట్టారట!

కానేపు తాతాచారిగారి పాట విన్న అప్పారావుగారు

"అదేమిటయ్యోవ్! ఈ దరిద్రుణ్ణి ఆ సూబమీద ధర్మ ప్రభువు అప్పారావుగారితో పోలుస్తున్నావ్. నేనేం ధర్మ అప్పారావును కాను.... నువ్వు వెళ్ళేప్పుడు నా దుప్పటీ కంబళీ యిచ్చి వెళ్లు! నేను నీకేం దానం చేయలేదు!" అన్నారట చమత్కారంగా.

బి. ఏ. ఫెయిల్ బనారు

విద్యార్థిగా మెట్రిక్యులేషన్ ప్రథమ స్థాయిలో పాసయిన గురజాడ ఫలహారంగా లడ్లు పెట్టారట!

చలిబాధ, ఆకలిబాధ ఉపశమించటంతో తాతాచారిగారికి ఆనందం కలిగి గురజాడను నూజివీడు ప్రభువు ధర్మ వారు బి. ఏ. పరీక్షలో తప్పు సొంత పద్ధతిలో విమర్శనాత్మకంగా అప్పట్లోనే పరీక్షలు వ్రాశారు!

మక్కీ మక్కీ పాఠ్యగ్రంథాలమీదే ఆయన లాయరు కాలేదుగాని. లాయర్ల కంటే ఎక్కువ పరిజ్ఞానాన్ని ఆయన అంతా చదివి తెలుసుకున్నారు.

ఇదే సందర్భంలో ఆయన ఒక ప్రక్క తమ బాల్య మిత్రులు గిడుగు వారితో కలిసి వ్యావహారిక భాషా ఉద్యమాన్ని ఎంతో సమర్థించి బలపరిచారు. ఇది నచ్చని అప్పటి కవి పండితులు ఆయన్ను వెలివేశారు! మరి ఆప్తులు కొందరు "ఎందుకు మీకు ఈ వ్యావహారిక భాషాభిమానం! దాన్ని వదిలేయండి" అంటూ ఎందరో హెచ్చరించారు, ఆయన మీద అభిమానంతో. అయితే అప్పారావుగారు "గ్రామ్యభాష దిక్కుమాలిన స్త్రీ! ఆమెను మన పండితులు నిష్కారణంగా దూషించి అవమానిస్తున్నారు.! అందుకే ఏజు లేకుండా వకాల్తా పట్టాను, లాయర్ని కాలేదుగానీ కోర్టుల్లో చాలా కేసులు నడిపించాను. అందుకే ఈ గ్రామ్యభాష తరఫునైనా లాయర్ని కావాలని కోరిక పుట్టింది" అన్నారట. తమ గ్రామ్య భాషా వాదాన్ని సమర్థిస్తూ గ్రాంథిక భాషా వాదులతో అప్పారావుగారు చివరి జీవితమంతా పోరాడుతూ, వ్యావహారిక భాష కోసం పాటు పడుతూనే ఉన్నారు.

—మిత్ర శ్రీ

నామాన్నని నణుగుడు

జైతమిళ్నాడు

"హైదరాబాద్" కాని తమిళనాడు రాజధానిగావుంటే యీపాటికి అక్కడ ఆంధ్రులార్వాలాళ్లు "బాబులు"ఖాళ్ళు నురిపిపోయేవాళ్ళు. అప్పుడేమో "అన్నా"ఖాళ్లనో "అయ్యర్"సంఖ్యంగానో మారిపోయివుండేది. అక్కడ ఒక రాష్ట్రమంటూ ఏగరంలో ప్రతిబింబించుటకు రాష్ట్ర కళాకాంతులుండేవి! విశాఖపట్నంలో "స్పుత్నిక్స్" బదులు"తెలుగు టక్కుకర్మాగారం అన్న బోర్డు కనబడేది.కాని తమిళనాడు తమిళనాడే కదా ! ఆంధ్రలో అంతా "కాంగ్రెస్"(యిందిరా)ఖక్తు జేసరిపోటుంటారు. కాని వీళ్లమాటికి ఎక్కడ. ఎల్లిన్ పిలువెంతవుంటో అంటరికి గెల్సు—యింతకీ జైతమిళ్నాడు అంటూ ఎందుకు జేజేలుంటే—'ఆకాశవాణి'అని అరవంలో నాళ్ళు పిరపాటున్నైనా అనరు.అంటే ప్రాయశ్చిత్తం చేసుకుంటారుకూడా.కాని యింగ్లీష్‌లో కూడా అనకూడదన్నారు.క్రిస్మస్ ఇండియాగాంధి "మైనార్టీ"అ మాటకూడా యింత త్వరగా పట్టించుకొనేవారుగదు. తమిళనాడు నుంచి అధ్యంతరం రాగానే మళ్లీ ఆకాశవాణిని అరిండియా రేడియోగా మార్చివేశారు. కనీసం విదేశపర్యటనలో వున్న సమాచారమంత్రి తిరిగి వచ్చే దాకాకూడా ఆగలేదు. హిందీలోపున్న 'ఆకాశవాణి' అనడానికి వాళ్లు ఒప్పుకోం అన్నారు.ఉర్దూలోకూడా యిరిఅరిండియా రేడియా' అన్ననూట! బ్రోతలు గమనించారో!

ఒక్క "ఏనుగు" ఉంటేనా ?

విజయవాడలో రైలుదిగినా ఒన్నుదిగినా గాంధిస్మారకం, గాంధిపర్యటం కొట్టు వచ్చినట్లు కనబడతాయి. కానివచ్చేజనాలు సినిమాలనూ, టోర్నమెంటులనూ చందయాత్ర చేస్తారేతప్ప యీ కొండమీదికి ఎవరోకొని ఎక్కరు— ఈకొండమీద నక్షత్రశాల వుంది. గాంధి జీవితం "కాంతిక్షేత్రం" ప్రదర్శనవుంది. సిల్లంరైలుంది.కాని తగినంత ఆదాయం, గ్రాంటూకూడాలేవుట! [illegible]పిచ్చిన "గ్రాంట్"తో "సిబ్బంది"ని ఇబ్బంది పెడుతూ 'బండి లాక్కొస్తున్నాం' తప్ప నిర్వహణకి చాలినంతనిధులు కాని వనరులు కాని లేవు అని 'గాంధికొండ సంఘం' కార్యదర్శి డా.జంధ్యాల శంకర్‌గారు కొంతకాలంగా ఆవేదన చెందుతున్నారు. ఈముధ్యనే ఆయన ముఖ్యమంత్రిని కూడా యీ "కొండ ఎక్కించి" దీని నిర్వహణ "భారం" ఆంతా వివరించారుట ! ఈకొండమీద "ఒక్క ఏనుగు వుంటేనా?" అంటాడు డా.శంకర్‌గారు.ఏనుగా?ఎందుకు?—ఎందుకేమిటి? పిల్లలరైలు ఎంత ఎత్తాక్కనో ఏకొండకైనా ఏనుగంత ఆకర్షణ (అంబారీ ఉన్నా లేకపోయినా ఏనుగుఏనుగే!)

ఏనుగెక్కడం ఆబాలగోపాలానికి యిష్టమే (కొందరికి మాత్రం కష్టం) అంతేనా యీ విజయవాడ మహానగరంలో "ఏనుగు"బొమ్మ కూడా అతుదుగా కనుపడుతున్నది.అవనరమైతే గాంధిహిల్‌మీద ఏనుగును 'గజారోహణ' కార్యక్రమాలకి,స్వాములవారలూ దేవుళ్లూ దేవేరులూ మొదలైనవాళ్లూ పూర్వేగంగానికి 'అద్దె'కి యిచ్చి సదుపు ఆదాయాన్ని జీతనాతాలకి వాడవచ్చని గాంధికొండ కార్యదర్శికి కొంతంత ఉబలాటం వుంది ! మరి ఏనుగుతెక్కెడున్నాయి ? అంటే దానికి అయనే 'టక్కున' చెప్పేశారు జవాబు. కేరళలో "గురువాయ్యూర్"లో, సింహాచలంకొండమీద అచ్చుపాసి ఎదిలిన తోటపెట్టల్లాగా తిరుగుతూంటాయి ఏనుగులు. మేపలేక చస్తున్నారుట "ఆ పెంపిల్ అధార్టీస్" వాళ్ళనడిగితే యిస్తారుట.సగిగ్గా అదనాల్చినప్రట్టికి అవకాశంవచ్చింది.గాంధి కొండమీదమాత్రం ఏనుగుకి చాలినంతమేత ఎట్లాఏర్పరుకుతుంది ? "అదేం కష్టం కాదు అన్నారు" అంటాడు శంకర్‌గారు.365 రోజులు కూడా ఎంతులంతగా ఏనుగుకు (వారాలబ్బాయికి భోజనంలాగ) అతిథ్యమిచ్చే సర్వీస్‌సంస్థల్ని, దాతల్ని "రెడీ"గా పెట్టుకున్నాడుట ఆయన.

ఆంధ్రా గవర్నమెంటువారైనా, జాతీయబ్యాంకులవాళ్లైనా ఎవరైనా సరే దానంగానో అప్పుగానో మరోరకంగానో వో ఏనుగుని గాంధిగిరిపేర విజయవాడకొండ మీదికి ఎక్కిస్తే బాగానే ఉంటుంది. కొంతకాలం క్రితం సిమెంట్ కంపెనివాళ్లు వ్యాగన్‌లను త్రోసిపారేసే రెండు "గజ కూలీల్ని" (సారీ కూలీగజాల్ని) అలిచవగ్గ అమ్మేశారుట. తర్వాత యిక్కడ ఏనుగులాంటి శక్తిలేదు ... అదీసంగతి.

|వీ రా జీ|

మేరీని పెళ్లాడుతావా?

పి.అమరేశ్వరవిశంకర్



శ్యామలరావుకు ఆరోజు సాయంత్రం సన్మానం జరిగింది. అతని స్నేహితులు కొంతమంది అతని గొప్పతనం గురించి, తెలివితేటలు గురించి ఉపన్యాసం యిచ్చారు. ఎవరో ఒకాయన శ్యామలరావు రచనల గురించి బాగా పొగుడుతూ మాట్లాడాడు. ఒక్కొక్కరే తన గురించి అలా పేదిరపేస్తుంటే మాట్లాడుతున్నప్పుడు శ్యామలరావుకు చాలా సంతోషం కలిగింది.

చివరగా శ్యామలరావు కూడా సాహిత్యం గురించి దాని ప్రయోజనం గురించి కొంచెం సేపు మాట్లాడాడు.

సన్మానం ఐపోయింది....

ఇంటికి వచ్చేసరికి రాత్రి తొమ్మిది గంటలయ్యింది. అతని మిత్రులందరూ వెళ్లిపోయారు. అటువంటి సన్మానం ఏర్పాటు చేసినందుకు మిత్రులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకున్నాడు.

శ్యామలరావు మంచి రచయిత.... ఈమధ్యనే అతని నవల 'ఎందుకీ అంతరాలు' ఓ వారపత్రికలో ధారావాహికంగా సీరియల్‌గా వచ్చింది. ఆ నవల పూర్తిగా కులమతాల గురించి రాసినదే. అన్ని కులాలు అన్నిమతాలు ఒక్కటేనని రాశాడు శ్యామలరావు. ఆ నవల్లో అతను రకరకాల కులాల మనుషులను సృష్టించి వారందరికీ పెళ్లిళ్లు చేశాడు.... చివర్లో మనుషులందరూ అదర్శాలకు కట్టుబడి వుండాలనే సందేశాన్ని ఇచ్చాడు. ఆనవలతో శ్యామలరావుకు రచయితగా మంచి పేరు వచ్చింది. గుర్తింపు కూడా వచ్చింది. మిత్రులందరూ అతనికి సన్మానం యేర్పాటు చేశారు.

సాధారణంగా శ్యామలరావు రాసే కథలన్నీ సందేశాత్మకంగానే వుంటాయి. సంఘంలో తన కథల ద్వారా గొప్ప చైతన్యాన్ని తీసుకురావాలనే తపన అతని కథలో బాగా కనపడుతుంది. అతను కట్నాల గురించి, కులాంతర వివాహాల గురించి ఎక్కువగా రాస్తాడు. ఆడదాని బానిసత్వం గురించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల గురించి కూడా రాస్తూనే వుంటాడు.

"ఒరేయ్ అన్నాయ్.... అంతా నీ గురించి కథల గురించి నిన్ను ఆకాశానికిఎత్తేసినట్టు మాట్లాడుతుంటే నాకు ఎంతో సంతోషం కలిగింది.... నీ వల్ల కాలేజీలో నా వాల్యూ బాగాపెరిగింది.... నువ్వు మంచి రచయితవి కావటం మా అందరికీ ఎంతో గర్వంగా వున్నది."

అతని చెల్లెలు వసుంధర అలా అన్నప్పుడు శ్యామలరావు చిరునవ్వు నవ్వాడు....అతని తల్లి కూడా కొడుకు సన్మానం గురించి మాట్లాడింది. తండ్రి సాహిత్యం గురించి, రచనల గురించి శ్యామలరావును ఏవో ప్రశ్నలు అడిగాడు. అన్నింటికీ ఓపిగ్గా జవాబులు ఇచ్చాడు అతను.

ఆ రోజు ఉదయం పోస్టులో శ్యామలరావుకు కొత్తగా పెట్టిన ఓ మాసపత్రిక సంపాదకుడి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. తమ పత్రికోసం మంచి కథను రాసి త్వరలో పంపించమని రాశాడు ఆయన.

కథకు ప్లాటును ఆలోచించటానికి భోజనం అవగానే పక్కబట్టలు తీసుకుని దాదామీదకు వెళ్లాడు శ్యామలరావు.

దాదామీద వెన్నెల వెలుగు నిండి వున్నది.

పక్క పరుచుకొని పడుకున్నాడు శ్యామలరావు. అతను ఆలోచనల్లో మునిగిపోయాడు.

మంచి కథకు ఓ ప్లాటు కావాలి.... సబ్జక్టు ఎటువంటిదయితే బావుంటుంది?

శ్యామలరావు ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ "ఒరేయ్.. నిద్రపోయావా" అంటూ వచ్చింది వసుంధర....

"లేదు. ఆలోచిస్తున్నాను."

అతని దగ్గర దాదా గోడను ఆనుకొని నిలుచున్నది. నిమిషం తర్వాత "నా స్నేహితులు నన్ను ఏమని అనుకుంటున్నారో తెలుసా నీ గురించి ?" అన్నది వసుంధర.

"నా గురించా ? ఏమని ?" చిరునవ్వుతో అడిగాడు అతను.

"మీ అన్నయ్య కులాలు మతాలు లేవని ఇన్ని కథలూ నవలలూ రాస్తున్నాడు కదా .... ఊరికే రాయటమేనా ఆచరణలో పెడతాడా ?" అని....

శ్యామలరావు మాట్లాడలేదు.

మళ్లీ వసుంధరే అన్నది "నా ఫ్రెండ్ మేరీ అడిగింది.... మిస్సయ్య నన్ను పెళ్లి చేసుకుంటాడా ?" అని.

ఉలిక్కి పడ్డాడు అతను..

అతనిలో ఆలోచనలు ఉవ్వెత్తున లేచాయి. ఇన్ని రోజులూ తను కథల్లో అభ్యుదయం గురించే ఆలోచిస్తున్నాడు గానీ తన కథలూ తనర్కూడా వర్తిస్తాయా ? లేదా? అనే విషయం గురించి లోతుగా ఆలోచించలేదు..

అతని మనసునాన్ని ఛేదిస్తూ "ఒరేయ్ అన్నయ్యా. ఇన్ని రోజులూ నా మనసులో మాటను నలోనే దాచుకున్నాను. కాని ఈ ఇంట్లో నీ సపోర్టు నాకు వుంటుందనే ధైర్యం ఈ రోజున నాకు కలిగింది. అందుకే నీతో మాట్లాడాలని వచ్చాను" అన్నది గోడను ఆనుకొని కూర్చుని..

"ఏమిటి ?" చెల్లెల్లి కళ్లలోకి చూస్తూ అడిగాడు శ్యామలరావు..

"మా కాలేజీలో బియ్యే ఫైనలియర్ చదువుతున్న జాన్సన్‌ని ప్రేమించాను."

ఉలిక్కి పడ్డాడు శ్యామలరావు.

"ఎవరతను ? క్రిస్టియనా ?" అడిగాడు..

"అవును.. క్రిస్టియనే., ఐతేనేం ? అతను మంచివాడు. అందం వుంది. తెలివితేటలు వున్నాయి. అతను నామనసును ఆకర్షించాడు. అందుకే నేను అతన్నే పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఈ విషయం అమ్మ—నాన్నలకు తెలిస్తే నన్ను బతకనివ్వరు.. అందుకే నీకు చెబుతున్నాను. ఈ కులాల మీద, మతాల మీద నీకు నమ్మకం లేదు కదా.. అందుకని ఎలాగయినా నువ్వు జాన్సన్‌తో నా పెళ్లి జరిగేట్లు చెయ్యాలి "

ఛెల్లమని కొరడాతో కొట్టినట్లు అనిపించింది శ్యామలరావుకు..

"ఇదిజరిగేపనే అనుకుంటున్నావా" అని అడిగాడు కోపంగా..

"ఎందుకు జరగదు ? జరక్కపోవటానికి ఇందులో యేముంది ? ఎలాగయినా అమ్మ నాన్నలను ఒప్పించు. వాళ్లు ఒప్పకోకపోతే బాధ్యతను వదిలించయినా నువ్వు నువ్వు మా కోసం మా అందరి పెళ్లి జరిపించు."

"పిల్లేదు" అనేదాకా అతను. తర్వాత అచేతనంగా పూగిపోయాడు..

"నువ్వు ఓ క్రిస్టియన్‌ని చేసుకోటానికి పిల్లేదు. ఒందుకునేను ఒప్పుకోను.."

"ఒరేయ్.. నువ్వు కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ కథలు రాస్తున్నావని జాన్సన్‌తో నా పెళ్లి జరగాలి అయ్యేలా చూస్తావని నీకు ఈ విషయం చెప్పాను. కాని నువ్వు కేవలం కథల మనిషివే అనిఇప్పుడు తెలిసింది. అయినా నా పెళ్లి—నా యిష్టం"నువ్వు ఒప్పుకున్నా, ఒప్పకోకపోయినా నేను జాన్సన్‌ని పెళ్లి చేసుకుంటాను" ;

ఇక భరించ లేకపోయాడు శ్యామలరావు..

తన కథలు, నవలలు తనకే ఎదురుతిరుగుతాయని అతను వూహించలేదు. తను రచనల్లో రాసిన రాతలన్నీ తన చెల్లెలు మీదనే తను ప్రభావాన్ని చూపిస్తాయని అతను కలలో కూడా అనుకోలేదు. అతను మొదటి సారిగా రాసిన 'ఆదర్శం' అనే కథకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటినుంచీ అతను అన్నీ అటువంటి రచనలే చేయ్యటం మొదలు పెట్టాడు. శ్యామలరావు రచయితగా తన పాప్యులారిటీ కోసమేఅటువంటి రచనలుచేస్తున్నాడు. కాని, నిజంగా అతనికి తనరకథలద్వారా సంఘాన్ని ఉద్ధరించాలని మనసులో లేదు. అందుకే ఇప్పుడీవాధ గుండె కోత..

"ఇప్పుడీ ఈ విషయాన్ని అమ్మలో నాన్నలో చెబుతాను. అతనితో నీ పెళ్లి జరక్కుండా చూస్తాను.. "

పెద్దగా నవ్వింది వసుంధర.

"అన్నయ్యా.. నిన్ను చూస్తుంటే నాకు జాలిగా వుందిరా.. నాకుమైనారిటీ తీరిపోయింది. నేను ఎదురు తిరిగితే మీరు ఏం చెయ్యగలరు ? ఓ రెండు గంటల క్రితమే కులాంతర వివాహాలు వేల సంఖ్యలో జరగాలని, కులమతాల అడ్డుకోడలు తొలగిపోవాలని నువ్వు ఎంతో ఆవేశంతో ఇచ్చిన ఉపన్యాసాన్ని మరచి పోయావా? నువ్వు ఆదర్శాలను గుప్పిస్తూ రాసిన కథలన్నీ మరచిపోయావా ? ఒరేయ్ అన్నాయ్.. నీ కథలో మనుషులు నువ్వు చెప్పినట్లు బుద్ధిగా నడుచుకోవచ్చు....ఎలాఅడిగితే అలా ఆడవచ్చు. ఎదురు తిరగకపోవచ్చు. కాని నిజజీవితంలో మనుషులు ఎదురుతిరుగుతారు. నీ కథల్లో రాసినవాటినిసువ్వే ఆచరణలోపెట్టలేకపోతే ఇంకెవరో వాటిని ఆచరిస్తారంటావా?నువ్వే ఆచరించని వాటిగురించి కథల్లోరాసి జనం మీదకు వదలటం ఎందుకు? అందుకని ఇకనైనయినా నువ్వు ఆదర్శాలమీద కథలు రాయటం తగ్గించు.. నువ్వు కంగారు పడకు.. అసలు జాన్సన్ ఎవరో కూడా నాకు తెలీదు, నేను ఎవర్నీ ప్రేమించలేదు. మా ఫ్రెండ్ మేరీ మీ అన్నయ్య నన్ను పెళ్లి చేసుకుంటాడా ?' అని అడిగినప్పుడు నీ కథలో నిన్నే ఇరుకునపడేస్తాయని అనిపించింది. అందుకే ఇలా ఓ అబద్ధం చెప్పి నీకు అర్థమయ్యేలాచెయ్యాలనిప్రయత్నించాను" అన్నది వసుంధర నవ్వుతూ....

శ్యామలరావుకు కళ్లు తిరిగాయి. తనేమిటో, తన కథలు యేమిటో బాగా తెలిసి వచ్చింది. సిగ్గు పడ్డాడు కూడా.



"వైకౌంట్ టెలిగ్రాఫ్ తనుగొన్నది ఎవరు?" అని ప్రశ్నిస్తే "మార్కోనీ" అని సమాధానం చెప్పుతారు. నిజంగా వైకౌంట్ టెలిగ్రాఫ్‌ని మన భారతీయుడు జగదీశచంద్రబోసు కనిపెట్టాడంటే చాలా మందికి ఆశ్చర్యం కలగవచ్చు. బోసు తన ప్రయోగాన్ని పేటెంటు చేయక పోవడంవల్ల ఆ కీర్తి దక్కలేదు.

జగదీశచంద్రబోసు కలకత్తాలోని రాష్ట్రీయ కళాశాలలో పిజిక్స్ ప్రొఫెసరుగా నియమితుడయ్యాడు. అదే ఉద్యోగంచేసే తెల్లదొరలకు జీతం ఎక్కువ, భారతీయులకు జీతం తక్కువ. ఈ అవమానం అతని మనస్సును గాయపరచింది. మూడు సంవత్సరాలు జీతంతీసుకోకుండా ఉద్యోగంచేశాడు. అతని సత్యాగ్రహ దీక్షకు సంతసించి పూర్తి జీతాన్ని తెల్లదొరలకు ఇచ్చినట్లు ఇచ్చాడు. దీనితో భారతీయులకు తెల్లవారితో సమాన ప్రతిపత్తి చేకూరింది.

1897 సంవత్సరంలో రాయల్ సొసైటీ జగదీశచంద్రబోసును ఆహ్వానించింది. బోసు 'విద్యుదయస్కాంతములు' అనేఅంశంపై ఉపన్యసించాడు. ఈ ఉపన్యాసము విన్న సభ్యులు భారతీయుల సామర్థ్యంపై అభిప్రాయాలు మార్చుకున్నారు. భారతీయులు ఇతర దేశపు శాస్త్రజ్ఞులతో సమానంగా తులయాగగలరని భావించారు.

తరువాత 1901 వ సంవత్సరం మే నెలలో రాయల్ సొసైటీలో ఉపన్యసించాడు. జంతువులలోనూ, వృక్షములలోనూ జీవన విధానము ఒకేమాదిరిగా ఉండునని వాదించాడు. తన వాదము నిరూపించుటకు 'రెసోనెంటు రికార్డరు' అనే పరికరాన్ని కలకత్తాలో తయారుచేసుకుని అదే సంవత్సరం జూన్ నెలలో రాయల్ సొసైటీ ముందు నిలబడ్డాడు. మొక్కలలో నాడీ స్పందనాన్ని ఈ పరికరం గుర్తించింది. ఒక మొక్క కొమ్మలోకి విషం ఎక్కించాడు. ఆ కొమ్మలో నాడీ స్పందనం ఆగిపోయినట్లుగా పరికరం చెప్పింది. మరొక మొక్కలో

(మిగతా 9 వ పేజీలో)

గుటుచప్పుడు కాని పెళ్ళిళ్ళు

ఇటీవల హిందీ చిత్ర పరిశ్రమలోని కొందరి నటీనటుల రహస్య వివాహ వార్తలు చాలా పత్రికల్లో పడుతున్నాయి. ధర్మేంద్ర—హేమమాలినీల వివాహం సంగతి సరే....

దిలీప్ కుమార్ 'అటువంటిదేం లేదు' అంటూ విలేఖరులని బుట్టలో పెడుతూనే "ఆస్మా"ని రహస్య వివాహం చేసుకున్నాడు—అల్లరి పారైనాడు.

అమితాబ్—రేఖాల రహస్య వివాహం జరిగినట్లు, రేఖా 'అరుమాసాల' శలవు తీసుకుని అమెరికా వెళ్ళినట్లు వార్త; అమితాబ్-పరవీన్‌ల స్నేహ రహస్యం కూడా ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తోంది.

సీనియర్ నటుల వ్యవహారం ఇలా సాగుతుండగా జూనియర్‌లు కూడా ఆ దారినే వెడుతున్నట్లు తెలుస్తోంది. నటుడు సంజయ్‌దత్ జర్మనీ వెళ్ళే ముందో, వెళ్ళి వచ్చాకో సరిగా తెలియదు కాని టీనామునీమ్‌ని వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది, అల్లరి కపు అల్లుళ్ళలా ఇప్పుడు ఆమె ఇంట్లోనే ఉంటున్నాడు.

తన కుమారుడు బుద్ధిమంతుడు కావాలని, తాగుడు అలవాటు మాన్పించాలని (ట్రీట్‌మెంట్‌కి) సునీల్‌దత్ సంజయ్‌దత్‌ని జర్మనీ పంపాడట.

సంజయ్‌దత్ అరెసు

ఇటీవల సంజయ్‌దత్ తన తుపాకిని 'దుర్వినియోగం' చేశాడనే అరోపణపై అరెస్ట్ అయాడని యు.ఎస్.ఐ. వార్త

గత మే నెల 21 వ తేదీ రాత్రి సంజయ్‌దత్ 'ఫ్రాగిన' మెకంలో తుపాకిని పేల్చగా, కిటికీ అద్దాలు పగలడం, రాత్రంతా పలుమార్లు తుపాకీ పేలిన చప్పుళ్ళు అవడం ఆ చుట్టుపక్కల వాళ్ళంతా వింటూనే ఉన్నారుట. మన్నాడు శనివారం ఉదయం సంజయ్ మిత్రుడు బెన్నీ (జి.పి. సిప్పీవారి 'అహింసా' చిత్ర కథానాయకుడు) సంజయ్ ఇంటికి వెళ్లగా టీనా-సంగతేమిటో తెలుసుకోడానికి,

ఇంట్లో అడుగు పెడుతున్న బెన్నీని చూస్తూనే భయంకర రూపం దాల్చి తుపాకీ గురిపెట్టి, "నిన్ను చంపుతా" అంటూ పేల్చాడట సంజయ్‌దత్; అతని అదృష్టం బాగుండి ఒంగున్నాడట. తూటా వెళ్ళి వెనక ఉన్న కారు చక్రానికి తగిలిందట. బెన్నీ పరుగున వెళ్లి సర్క్యిట్టింగు నాలుగో అంతస్తులో ఉన్న న్యాయమూర్తి మినన్ దగ్గరకి వెళ్లి "సంజయ్‌కి మతిపోయింది; పోలీసులకి ఫోన్ చెయ్యండి!" అన్నాడు బెన్నీ. అంతలో వీడులు తుడిచే వ్యక్తి పైకి గురిపెట్టి "నిన్ను చంపుతా" అంటూ తుపాకీ ప్రేల్చాడట సంజయ్; ఆ వ్యక్తి "రక్షించండి రక్షించండి" అంటూ పరుగుపెట్టడం, తూటా అతడి పక్కగా దూసుకుపోవడం జరిగింది.

ఇది జరిగిన సమయంలో సునీల్ దత్ బొంబాయిలో లేడట!

చివరికి ఎలాగో సంజయ్‌ని పోలీసులు పట్టుకుని,యరవాడ జైలుకు తీసుకెళ్లారట. మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌వారు 600 రూ. ల బాయిండుపై సంజయ్‌దత్‌ను విడుదల చేశారుట! (సినిమా ప్రపంచం ఇలా వుంటుంది.)

-మాస్టర్ రత్నాభూమీశ్వర్

సంజయ్, టీనా తలపై జుట్టూ 7 బయలు కూడా జంటేనా?

క్రమశిక్షణకి మరో పేరు ముఠాకూలీలు



"హయ్యో హం హయ్ మొయ్యో దయ్యమొయ్"

(7 వ పేజీ తరువాయి)

పనూవుంటుంది. ఆ ముఠాలో మేస్త్రి ఎవరి విధానుకం ద్వారా కాని, కూలిం ఎన్నిక ద్వారాగాని (ఆర్గ్‌సోర్ట్ సంస్థలో పని చేయడు. ఒక సందర్భంలో ముఠాలో కొత్త వ్యక్తుల్నిపనిమీదెంచానికి ఆ ముఠా మేస్త్రి కూలీలందర్ని సమావేశ పరచి అతని మంచి చెడుదనం గురించి, ఇంకా రాజకీయ పనులకుపనులకు సంబంధించిన విషయాలన్నింటిని కూలీలకు వివరించి అందరి సమాధానాలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయాలో (ట్రాన్స్‌పోర్ట్‌సంస్థల యాజమాన్యాలకుగాని, గుమాస్తాలకుగాని ఎటువంటి సంబంధంలేదు. అవి ఇంటర్వ్యూలో ముఠా కూలీలుచెప్పారు.

అలాగే ఒకవేళ క్రొత్తగా ఏదైనా ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ప్రారంభం చేస్తే ఆ కంపెనీలో పనిచేయడానికి మొట్టమొదట వచ్చే ముఠా కూలీయే అటు తరువాత మేస్త్రిగావ్యవహరిస్తూవుంటాడు. మేస్త్రి తన క్రింద కూలీలలో పనులు చేయిస్తూ చివరి వరకూ అంటే ఆ సంస్థ వుండేంత వరకూ అతనే చెలామణిఅవుతుంటాడు.వాళ్ల ఒంట్లో సత్తువనిబట్టి మేస్త్రిగావుండటం గాని,తప్పుకుంటంగాని ఆధారపడివుంటుంది.

వీళ్లు ఒక లారీకి సంబంధించిన లోడ్ చేయడానికి టన్నుకి 4రూపాయలు చొప్పున వసూలు చేస్తారు. ఆధరున వచ్చిన ఆదాయాన్నంతంటిని సమంగా మిగతాకూలీలందరూ పంచుకుంటారు. అయితే మేస్త్రికి రావలసిన వాటా కూడా మేస్త్రికి దక్కుతుంది. కాని ఇతరు కూలీలు మాదిరిగా లారీల్లో సరుకు లోడ్ చేయడం, 'అన్‌లోడ్' చేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొనరు. కేవలం కూలీలందరిపైన అజమాయిషీ, అంటే పెత్తనం చెలాయించడం తప్ప కుండా గుడ్డలూగా వ్యవహరిస్తూంటాడన్న మాట.

ముఠాకూలీగా ఎట్లా ?

ఎవరైనా ఒక వ్యక్తి ముఠా కూలీగా చేరాలంటే ఆ ముఠాలో వాళ్ళకొచ్చు అదాయాన్ని బట్టి కొత్తగా చేరే వ్యక్తికి రేటు నిర్ణయిస్తారు. ఆ వ్యక్తి ఆ సొమ్ముకు నెప్పిందిగని ఆ ముఠాలో కూలీగా చేరడానికి ఏమీ లేదు. అంతే తనకు ఇష్టంలేనప్పుడు అంటే ఆ ముఠా నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఆ వ్యక్తి తన "జాగా"ని వేరే కొత్తగా చేరే వ్యక్తులకు అదేరేటుకిగాని లేకపోతే తరువాత ఆ పోస్టుకి డిమాండ్ (గిరాకీ) పెరిగితే అంత రేటుకుగాని అమ్ముకు పోవచ్చు.

వీళ్ళు డ్యూటీల కొచ్చేటైమింగ్సని ఎంతో పంక్చువాలిటీగా వుంటారు. ఎవర్నైనా సరే పనికి ఆలస్యంగా వస్తే వెంటనే అతన్ని వెనక్కి తిప్పిపంపించేస్తారు. ఇకపోతే వాళ్లు తెల్లారి లేచింది మొదలు రాత్రి వరకు ప్రైవేట్‌సంస్థల్లో పనిచేస్తుంటారుకాబట్టి వీళ్లు అనేక రకాలైన భారీదు వస్తువులతో సంబంధాలు కలిగివుంటారు.కనుక వస్తువుల విషయంలో ఎంతో జాగ్రత్త వహిస్తారు. ఒకవేళ వస్తువులు సమగ్రంగా చేరవేసే విషయంలో తేడా వచ్చినా లేదా దొంగిలించబడినా ఒక రూపాయికి 16 రూపాయలు చొప్పున దానిపై బాధ్యత వహించిన కూలీకి ఫైన్ వేస్తారు. తప్పని సరిగా ఆ కూలీ ఆ సొమ్మును చెల్లించాల్సిందే. సరుకు జాగ్రత్త విషయంలో అంత జాగ్రత్తగా వుంటారు కనుకనే అనేక ప్రైవేట్ సంస్థలు రోజూ లక్షలకు సంబంధించిన వ్యాపారాలను సైతం వీళ్ల చేతి చలువవల్ల సురక్షితంగా కాపాడబడగల్గుతున్నాయి. ఇకపోతే ఆ ముఠాకు సంబంధించినమేస్త్రి తన కూలీలను కొన్ని తరగతులుగా విభజిస్తాడు. ఒక్కో తరగతి కూలీలను ఒకోపనికి కేటాయించి ఆ పని చేయమని చెప్తాడు. ఉదాహరణకు ఒక బ్యాచిని లారీలో సరుకు లోడ్ చేయడానికి, ఒక బ్యాచ్‌ని ఇతర రాష్ట్రాల నుంచిగాని పూళ్ళనుంచిగాని వచ్చిన లారీలోని సరుకుని 'అన్‌లోడ్' చేయడానికిగాని, అన్‌లోడ్ చేసిన సరుకులను ఆయా సంస్థలకు సరఫరా చేయించడం ఈ విధంగా పనులను కొందరి కూలీలకు ఒక పని చొప్పున విభజిస్తాడన్నమాట.

వీళ్లకు రక్షణ దేశంలోని రాజకీయపార్టీలైన సి. పి. యం., సి. పి. ఐ. వంటి కమ్యూనిస్టు పార్టీలు అండగా నిలిచి వుంటాయని వీటి సహాయంతో తాము శాంతియుతంగా సమ్మెలు నిర్వహించాలన్నా, తమ కోర్కెలను న్యాయంగాతీర్చుకోవాలన్నా,అంతా కలసి కట్టుగా అంటే ఒకే యూనిటీగా వ్యవహరించాలన్నా పై పార్టీలకు ఈముఠా కూలీలకుఅంటే ఒక్కోముఠాకి ఒక్కో రాజకీయ పార్టీకి సంబంధాలుంటాయి. ఇంత కష్టపడి పని చేసే ఈ ముఠా కూలీలకు ఆదివారం నాడంటూ సెలవు దినంలాంటిదేమీ వుండదని ప్రతిరోజు తమ చేతికి పని వుంటం వల్ల విసుగులాంటిదేమీ వుండదని తమ ముఠా కూలీల జీవితం గూర్చి పై విషయాలు చెప్పారు.

ఈ మధ్యనే తమకు 200ఎకరాల ఇళ్ల స్థలాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తమ కోర్కె ప్రకారం మంజూరు చేయడం జరిగిందని దీనికి పోరాడిన నాయకుల్లో మావాడని ఇంకా మంచిపనులున్నాయని ఆశిస్తున్నానని అన్నారు.

వ్యాసం : శేఖర్

బొమ్మలు : ఎస్ సాంబశివరావు



చతుర్థ స్కంధము 150

శ్రీకృష్ణ భాగవతం

పి. గణపతిశాస్త్రి

ఆకలితో నకనక లాడుతున్న కుక్క ప్రతి ద్వారంలోనూ ప్రవేశిస్తున్నది. దాని దాపికొకప్పుడు విధి వశం వల్ల దారుణ ఘాతాలుగాని, పట్టెడు మెతుకులుగాని చేకూరుతున్నవి. మానవు డిదేవిధంగా న్యాయాన్యాయ మార్గాలలో తాను చేసిన కర్మల ననుసరించి స్వర్గనరకాలు నరకలోకాలలో జన్మిస్తూ వేర్వేరు సుఖదుఃఖాలనుభవిస్తున్నాడు. ఒకానొక ప్రత్యేక హేతువువల్ల సంప్రాప్తించిన దుఃఖం తొలగిపోవచ్చును. కాని అది భౌతికాధ్యాత్మికాధిదైవికాలయిన కారణాల వల్ల ఎదురుపడిన దుఃఖాలు, వేదనలు ఎవ్వరు పూర్తిగా తొలగించుకోజాలరు. అటువంటి దుఃఖ నివృత్తికోసం చేసిన ప్రయత్నం శిరస్సుమీది భారం తొలగింది. దానిని భుజంమీదికి మార్చినట్లే అవుతున్నది. ఒక కర్మఫలితం పోకకర్మఫలితం తొలగించజాలదు. ఆ విధమయిన రెండు కర్మలు కేవలము అజ్ఞానజనితాలయినందువల్ల కర్మఫలిత నివారణం కేవలముదుస్సాధ్యమే అవుతున్నది ఆ విధమయిన ప్రయత్నం కలలో కలవంటిదే అవుతున్నది. ఒక స్వప్న ఫలితం పోకొక స్వప్నం తొలగించనేరదు కదా.

స్వప్నంలో మనోమయమయిన లింగశరీరంతో సంచరిస్తున్న ప్రాణికి వాస్తవానికి స్వప్నవస్తువులేవి లేకపోయినా ఉన్నట్లే భావిస్తున్నవి. ఇదే విధంగా దృశ్యప్రపంచం కేవలము అయథార్థమే అయినా అంతమాత్రాన అజ్ఞానవృతులయిన జీవునికి సంసార నివృత్తి సంభవించజాలదు. కేవలము పరిపూర్ణులయిన ఆత్మజ్ఞానం వల్లనే సమగ్ర సంసార నివృత్తి సాధ్యపడుతున్నది.

ప్రాచీన బర్హిషుమహారాజా! ఆ విద్యవల్లనే పరమార్థమూర్తి అయిన తనకి జన్మఫలితం అన్న ఈ అనర్ఘ సంప్రాప్తిస్తున్నది, ఇది గురుస్వరూపుడయిన విజ్ఞానం ప్రసాదిస్తున్న ఆ శ్రీహరి నిరంతర పాదపద్మధ్యానం వల్లనే పూర్తిగా రూపుమాసిపోతున్నది. [illegible]డు ఆ వాసుదేవుని ఎథల [illegible] సనుచిత భక్తిభావం [illegible] వైరాగ్య లుదయించి సంసార దుఃఖ నివృత్తి కలిగిస్తున్నవి. రాజర్షీ! ప్రతిదినము భూతశ్రద్ధతో భగవానుని దివ్యగాథ లాకర్ణించినందువల్ల, వాని మనసంవల్ల, పఠనంవల్ల ఈ భక్తి క్రమక్రమంగా ద్విగుణవృత్తి మవుతున్నది.

మహీనాథా! పరమేశ్వరుని సద్గుణ గుణాల ఆకర్షణంలో నిర్మలమనస్కులయిన పరమభాగవతులనేకులు సమావిష్టులయిన నెలవులు వారి వదనాల నుండి విజృంభిస్తున్న శ్రీహరి కథామృత వాహినులు అన్న వైపులనుండి ప్రవహిస్తున్నవి. తనివితీరని తహతహలతో తమ వీనుల దోసిళ్లతో ఆ పునీత కథామృతం స్వీకరిస్తున్నవారిని ఆకలిదప్పికలు, భయశోకాలు, కామక్రోధ లోభ మోహాదులు ఏమాత్రము సమీపించనేరవు. అయితే సమస్త జీవలోకము స్వభావసిద్ధంగా సంప్రాప్తించిన క్షుత్పిపాసాదులచే పీడితమయి ఆ భగవానుని కథామృత సాగరమన్న మాటయినా తలపెట్టక దానివైపల మిక్కిలి విముఖమయి సాగిపోతున్నది.

ఆ ప్రజాపతులెల్లరికి అధిపతి ఆ బ్రహ్మ, శంకరభగవానుడు. స్వాయంభువ మనువు, దక్షుడాదిగల ప్రజాపతులు, సనకుడాది గల నైష్ఠిక బ్రహ్మచారులు, మరీచాద్యులయిన మహర్షులు, వసిష్ఠుడు, నేను నిత్య బ్రహ్మవాదులయి నిరంతర తపశ్చర్యాదు లాచరిస్తున్నాము. సమస్త వాఙ్మయానికి అధీశ్వరులము మేము! అయిన సర్వాంతర్యామి సమస్తదిష్ట అయిన ఆ పరమేశ్వరుని సాక్షాత్తుగా నందర్శింపజాలక పోతున్నాము. వేదమయమయిన ఆ శబ్దబ్రహ్మము అపారమయినది. అయినా పేత్తలనే కులు ఆ వేదాలలో అవిపర్యించిన ఇంద్రాదులయాపంలోనే ఆ పరమేశ్వర మూర్తినే అనేక యజ్ఞ యాగాలతో అర్చించారు. అయినా వారావంతయినా ఆ భగవానుని స్వరూపం గ్రహించలేక పోతున్నారు

అయితే నిరంతర ధ్యానాదులవల్ల ఆ పరమేశ్వరుని సంప్రీతుడయి నప్పుడు భక్తుల ననుగ్రహించినప్పుడు వారెల్లరు లౌకిక కర్మలనుండి యజ్ఞయాగాదులయిన వైదికకర్మల నిర్వహణలనుండి పూర్తిగా విముక్తులవుతున్నారు. ప్రాచీన బర్హి వృద్ధిప్రనాథా ఇందువల్ల నీవీ ప్రతుకర్మలే పరమార్థాలన్న దృష్టి పూర్తిగా విసర్జింతువుగాక! ఈ కర్మకాండల వ్యవహారం కేవలము వినశ్వరమయినది మాత్రమే. అంతేగాని దీనిలో అనంతయినా పరమార్థం లేదు! పరమార్థమున్నదని భ్రమించి దానికి అజ్ఞానమే ప్రధాన కారణము. జ్ఞానార్థనదేవునికి నిత్యనివాసమయిన ఆ పరమార్థతత్త్వ మొకించుకయినా అవగాహన చేసుకోలేని కర్మవాదులయిన పలినబుద్ధులు వేదాలన్ని కర్మమార్గ పరములయినవని బోధిస్తున్నారు. నిజానికి వారు వేదాల రహస్య మొకించుకయినా గురుతించలేని విమూఢులు.

ప్రాచీన బర్హిషుమహేశ్వరా! రూపు వైపున అగ్రాలెప్పుడునడ్డుగాపుడిమలో అంతట దప్పులు విస్తరింపజేసి, అనేక పశువులనుస్మరించి గర్వోద్ధతుడయిన నీకు కర్మమార్గ రహస్యంగాని, ఉపాసనాపద్ధతి అంతరార్థంకాని అవగతయినా అవగాహన కాలేదు. నీకానికి శ్రీహరి కానందదాయకమయిన దేకర్మ. భగవానునివడల ప్రగాఢభక్తి కలిగించగలిగినదే యథార్థమఘున [illegible] ఆ శ్రీహరి దేహధారుల కెల్లరికి ఆత్మస్వరూపుడు. సర్వేశ్వరుడు సమస్తానికి హేతుభూతుడు. అయినా స్వయంగా కారణశూన్యుడు. అతని చరణ సరోరుహాలే మానవుల కెల్లరికి పరమ శరణ్యాలు. వాని నాశ్రయించినందువల్ల సమస్తకల్యాణాలు సంప్రాప్తిస్తున్నవి. ఆ పరమేశ్వరుడే జీవుల కెల్లరికి అత్యంత ప్రియతమయిన ఆత్మేశ్వరుడు. అతనివల్ల అణువంతయినా భీతిలేదు. పైగా సమస్త భయాలు పూర్తిగా రూపుమాసిపోతున్నవి. ఈ విధంగా గురుతించిన మానిసి పరిపూర్ణజ్ఞాని. అట్టి జ్ఞాని సాక్షాత్తు గురుస్వరూపుడయిన ఆ శ్రీహరి

నారదమహర్షి అదేవిధంగా తన ప్రవచనం కొనసాగించాడు.

పూరుషశ్రేష్ఠా! ప్రాచీన బర్హీ! నేనింతవరకు వివరించినది నీ ప్రశ్న కన్నివిధాలా అనుకూలమయిన సదుత్తరము. ఇక నీకు ఒక అత్యంత రహస్యమయిన విషయం వినిపిస్తున్నాను. నీవది శ్రద్ధాభక్తి సమన్వితుడవు అగ్రహించుదువుగాక! "పుష్పవాటికలో హరిణమొకటి తన కిష్టంతము, ప్రియమయిన ఆరులేడిపిల్లనిపయత్నేచ్ఛగా హాయిగా విహరిస్తున్నది. అది అప్పుడప్పుడు చిన్న చిన్న దూర్వాంకురాలు కొన్ని భక్షిస్తున్నది. దాని నీనుదోయి తియ్యని గండుకుమ్మెధల రొదలతో నిండి మైమరపు కలిగిస్తున్నది. ఆ లేడికి అనతి దూరంలోనే అన్య ప్రాణుల ఘాసంతో తన కడుపు నింపుకుంటున్న రోదేళ్ల బృందమొకటి మీది కురకవలెనని భ్రాంతిచిన్నది. అంతలోనే బోయవాని తీవ్ర సాయకమొకటి ఆలేడి ప్రీపులో లోపలికిచొచ్చుకుని పోయినది."

(సశేషం)

చెట్టు

క్రమ బిందువుల్ని పోగొట్టి
చీకట్లు క్రమ్మిన కళ్ళకు
వెలుగు నిచ్చి
హాయిని కలిగించే గుణం
మధుడు పెనడతో తాను మాదుకు
మండలించక
తేదాలను తెక్కించుక
చల్లని నీడ నిచ్చింది,
మాధవ దేవుడిమ్మ
భాసిస్తుంది.

—జి. శ్రీశైలం

విశ్వరూపం

ఫలాలు

దైవ్రుల జీతాలేనయం!

ఐ. ఎ. ఎస్. అధికారన్నా కొన్ని ప్రయివేటు సంస్థలలో కారు డ్రయివర్లు ఎక్కువ జీతాలు పొందుతున్నారనీ, నెలకు మూడు వేల రూపాయల జీతం పై బడి వచ్చే ఉద్యోగులలో కొన్ని కంపెనీలలో కంపెనీ కారు డ్రయివర్ల పేర్లు వున్నాయనీ, యీ రకం లేదాల వల్ల, ఒక రకం అసంతృప్తి ప్రబలుతుందనీ, ఆలిండియా అర్బనైజేషన్ అండ్ ఎంప్లాయీస్ ప్రసిడెంటు డాక్టరు ఎస్. కె. సామియా అన్నారట విన్నారా! వినేం జేసేది?

ఇంటిభంటె అస్పృశ్యనయం!

కలకత్తాలోని మెడికల్ కాలేజీ అసుపత్రిలో నిన్ హాసినాగ్ అనే ఆమె గత పన్నెండేళ్లుగా చికిత్స పొందుతోందట. 1970 జనవరిలో తుంటి ఎముక విరిగిన కారణాన్న ఆమె ఆసుపత్రిలో చేరిందట. ఆనక క్షయ రోగ లక్షణాలున్నట్లున్నాయని కూడా ఆమెకు చికిత్స చేసి, యినా నువ్వు వెళ్ళిపోవమ్మ, ఏ రోగమూ లేదు నీకు అని ఆసుపత్రి అధికారులు చెప్పినా ఆమె వినక, నాకు నా మీద నమ్మకం వచ్చేదాకా యీ ఆసుపత్రి వదలను అన్నదట. అంతే అలా అని యీ నాటికి పన్నెండేళ్లయిందట. ఆహా! హో హాసినాగ్, నీవెంత అదృష్టవంతురాలవు. ఏ వ్రతమును బూనితివి!

వినదగు నెవ్వరు చెప్పిన!

రాజకీయ వేత్తలు బరాజకాన్ని (కరప్షన్) గురించి, వేశ్య కీలాన్ని పాతివ్రత్యాన్ని గురించి మాట్లాడ్డం సుద్ధ అవివేకమని రాజ్యసభలో కుమ్వంత్‌సింగ్ అన్నారట. ఆయనెవరు! ఎవరైతేనేం.. వినదగు నెవ్వరు చెప్పిన అనలేదా? అదన్న దెవరు??

మేనల్లుడి విలువ!

ఢిల్లీలో 25 ఏళ్ళ పవన్‌కుమార్ కనోడియా అనే అతను తన భావగారైన వో కోటీశ్వరుని కొడుకు, తన మేనల్లుడు అయిన మూడేళ్ల అమిత్ సుకేష్ అనే బాలుణ్ణి ఎత్తుకు పోయి, ఫలితాలిస్తే గానీ, నీ కొడుకును వదలము అని మారు పేరుతో, గొంతుతో తన బావగార్ని మొన్న రెండో తేదీ బెదిరించాడట. దీంట్లో పోలీసు శోక్యం కలుగజేసుకుని యీ పవన్‌కుమార్‌ను, అతని అనుయాయులు మరో ముగ్గుర్ని పట్టేసిందట.

మన రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అన్న పేరు ఎందుకు?

ఆంధ్ర అనే శబ్దం జాతిపరం. మొట్టమొదట ఆంధ్ర శబ్దం ఐతరేయ బ్రాహ్మణంలో కనబడుతుంది. దేశవాచకం అయిన ఆంధ్రశబ్దం మొట్టమొదటిసారి ఒక ప్రాకృత పల్లవ శాసనంలో 'ఆంధ పథ' అనే రూపంలో కనబడుతుంది. ఈ ఆంధ్రపథ శబ్దానికి ఉత్తరాపథ, దక్షిణాపథం, శబ్దాలవలె ఆంధ్రులుండే దిశ లేక దేశము అని అర్థం చేసుకోవాలి. ఆంగిలులు అనే జాతినుండి ఇంగ్లాండు, ఫ్రాంక్స్ అనే జాతినుండి ఫ్రాన్సు, జూట్స్ అనే జాతినుండి జట్‌లాండ్ అనే దేశాల పేర్లు ఏర్పడ్డాయి. ఈ భారతదేశాలవల్ల ఆంధ్రులనే జాతి నివసించడంవల్ల వారు నివసించిన ప్రదేశానికి ఆంధ్రపదము అనే పేరు వచ్చినట్లు చెప్పబడుతున్నది.

త్రిలింగ దేశం

ఈనాటి ఆంధ్రప్రదేశ్ పేరు ప్రాచీన కాలంలో త్రిలింగదేశం. త్రిలింగవాసులు తెలుగులు. ఈ పేరు ఆంధ్రదేశంలో శైవమతం ముమ్మరంగా వ్యాపించిన రోజుల్లో వచ్చింది. మంథెన కాశేశ్వరము. శ్రీశైలం. ద్రాక్షారామం అనే మూడు ప్రసిద్ధ శైవక్షేత్రాల మధ్య ఉన్న దేశం కనుక దీన్ని త్రిలింగదేశమన్నారు. ముస్లిం చరిత్రకారులు దీన్ని తిలింగ్ అన్నారు, తిలింగ దేశం వ్యవహారంలో తిలింగాణామైంది. అణెము దేశానికి పర్యాయపదం. జన వ్యవహారంలో అణెము అణా అయి, తిలింగాణా అయినది, తిలింగాణమే కాలక్రమేణా తెలంగాణాగా మారింది.

తెలంగాణా

తెలుగు భాషకు దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉన్నది. నేనాటి చోళుల కాలంలో శాసనస్థమైన తెలుగుభాష చాళుక్యుల కాలానికి గ్రంథ రూపం ధరించి రాజభాష అయినది. తెలుగుభాష మాట్లాడే దేశం కనుక తెలుగుదేశం అయినది. తెలుగు + అణెము = తెలంగాణము. అది ఉర్దు ఉచ్చారణలో తిలంగానా అయినది. అణెము అనగా దేశము.

ఆలోచించి పెట్టిన పేరు ఆంధ్రప్రదేశ్

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కలయికతో ఏర్పడ్డ విశాల ఆంధ్రరాష్ట్రానికి 'ఆంధ్ర-తెలంగాణా' అనే పేరు పెట్టాలనే ఆలోచన ఢిల్లీ పెద్దలకు కొంతకాలం కలిగింది. అప్పటికి నూతన రాష్ట్రానికి స్థిరమైన పేరు పేర్కొనక పోవడంవల్ల రాజ్యాంగరీత్యా ఈ పేరుతోనే వ్యవహరించారు. అయితే ఈ పేరు తెలంగాణాలో అత్యధిక శాసన సభ్యులకు అంగీకారంగా ఉండలేదు. ఇల్లెందు నుంచి ఎన్నికైన శాసన సభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు హైదరాబాద్ రాష్ట్ర శాసన సభలో 1956 ఏప్రిల్ 4వ తేదీన ఏమన్నారంటే '....నన్నయ నుంచి నేటి వరకు ఉన్న చరిత్రను భౌతికంగా చూచినట్లయితే ఆంధ్రపదమునకున్నంత ఇంపార్టెన్సు తెలుగు పదానికి లేదని తెలుసుకోగలుగుతాము, తెలంగాణా నాయకులు చెన్నారెడ్డిగారు ఆంధ్ర విజ్ఞానకోశమునకు అధ్యక్షులుగా ఉన్నారు. వారు తమ సంస్థకు ఆంధ్రవిజ్ఞాన కోశము అని పేరు పెట్టారేకాని తెలుగు విజ్ఞాన కోశమని పేరు పెట్టలేదు. అలాగే ఆంధ్ర సారస్వత పరిషత్తుకు మరొక తెలంగాణా నాయకులు సర్దోత్తమరెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నారు. వారు ఆంధ్ర సారస్వత పరిషత్తు పేరును తెలంగాణా సారస్వత పరిషత్తు అని పెట్టలేదు. వారు మొదటినుండి ఆంధ్ర మహాసభ నాయకులుగా ఉండి ప్రచారం చేస్తునే వచ్చారు. ఆంధ్ర అనే పదము ప్రజలలో పాతుకుపోయింది, కాబట్టి అంధ్ర అనే పదము తీసుకువస్తే బాగుంటుందని చెబుతూ కొత్త రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టాలని కోరుతున్నాను. కొత్త రాష్ట్రానికి తెలుగుప్రదేశ్ అని కాని, తెలుగునాడు అనికాని పేరువుండిటం బాగుండదని చెబుతున్నాను'. (హైదరాబాద్ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిబేట్స్ 9-4-1956 సోమవారం పుట 1961)

శ్రీ ఎం. కొండలరావు అనే శాసన సభ్యులు తేది 10, ఏప్రిల్ 1956 లో ఏమన్నారంటే ....తెలంగాణా కొరకు పోరాడినవారు తమ పట్టువల నెగ్గలేదనే కోపంతో కనీసం తెలంగాణా అనే పేరునైనా చేర్చుటకు ఆంధ్రకు తెలంగాణా అనే పేరును తగిలించినట్లు బోధపడుతున్నది.

'ఆంధ్ర-తెలంగాణా' అని పేరు పెట్టడం ఏమాత్రం అర్థంలేదు. శుభకర పెండ్లి మంత్రంలో కూడా ఆంధ్ర అనే పదం పలకడం జరుగుతుంది. 'కర్ణాటదాట, కళుహాటీనాట, ఫాండ్య, ఇళింద, ఆంధ్ర హూణ, విదర్భ, బాహ్లీక, బర్బర, కేరళ, కిరాటక, శూరసేన" అటువంటి మహాసంకల్పం చదువబడుతుంది. పెండ్లి మంత్రంలో అంధ్ర అనే పదం ఉంది. పురాణాలలో అంధ్ర అనే శబ్దం ఉంది."

జిపాగ పుల్లారెడ్డి (అలంపూరు, గద్వాల జనరల్) ఏమన్నారంటే— 'ఈనాడు తెలంగాణాలో ఇంతకు పూర్వం నుండి కూడా ఎన్నో సంస్థలున్నాయి. ఆంధ్ర మహాసభ అని పెట్టుకున్నాం. కాని తెలంగాణా మహాసభ అని పెట్టలేదు. అలాగే మన సంస్థానంలో ఉన్న పెద్ద గ్రంథాలయం శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం. కానీ తెలుగు భాషా నిలయం అని పేరు కాదు. అలాగే ఆంధ్ర సారస్వత పరిషత్తు పేరును తెలుగు సారస్వత పరిషత్తు అని పెట్టుకొనలేదు. మన పెద్దలు ఆంధ్ర పితామహ! మాడపాటి హనుమంతరావుగారు. వారిని తెలంగాణా పితామహ అని అనలేదు.

'మనం చెప్పే మాటలో ఆర్గ్యుమెంట్, రీజనింగ్, సత్యత ఉండాలి. అక్కడ ఆంధ్రదేశములో ఆంధ్ర అసెంబ్లీలోని సభ్యులు ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టబూనికి ఏకీభవిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ అనడం చాలా సమంజసమైనది.

'ఇంకో విషయం తెలియజేసి నా ఉపన్యాసం ముగిస్తాను. మహారాష్ట్ర, మధ్యభారత ప్రాంతాలు కలిసి మహారాష్ట్ర రాష్ట్రమనే పేరు పెట్టడం జరిగింది. కాని 'మహారాష్ట్ర-మరట్వాడా' అని కాని 'మహారాష్ట్ర విదర్భ' అని కాని పేరుపెట్టడం జరుగలేదు. అలాగే పంజాబు, పెప్సూలకు 'పంజాబు పెప్సూ' అని, అల్లాగే 'సైనూరు, కర్ణాటక' అని, మధ్యప్రదేశ్‌కు 'మధ్యభారత్, మహాకోసల, వింధ్యప్రదేశ్, భూపాల్' అని, యు. పి. కి 'అగ్రా-ఔధ్' అని, బిహార్‌కు 'మగధ, మిథుల' అని, గుజరాత్‌కు 'సౌరాష్ట్ర-గుజరాత్' అని పేరు పెట్టలేదు.' (ఏప్రిల్ 3 1956).

బోధన్ శాసన సభ్యులైన డి. ఎస్. ఎల్. శాస్త్రి ఏమన్నారంటె '....ఆంధ్ర లెజిస్లేటర్లు కూడా త్రిలింగాంధ్ర అని, విశిష్టాంధ్ర అని, విశాలాంధ్ర అని ఇలా పనిమిది విధాలుగా పేర్లు సూచిస్తున్నారు. ఎవ్వరైతే ఆంధ్రరాష్ట్రం అనే పేరు మనకున్నదో. ఆ పేరుతో ఒక ప్రభుత్వం ఉన్నది. నా ఉద్దేశంలో కూడా ఆంధ్రప్రదేశ్ పేరే సమంజసం' (ఏప్రిల్ 4, 1956)

ఆంధ్ర, హైదరాబాద్ అసెంబ్లీ సభ్యులు ఆమోదించిన పేరు ఆంధ్రప్రదేశ్. దుర్గమ పర్వతాలను అధిగమించి మహాసామ్రాజ్యాలను స్థాపించింది ఆంధ్రజాతి. సముద్రాలను దాటి తన విజ్ఞానాన్ని, శిల్పాన్ని, సంస్కృతిని దేశదేశాలకు వెదజల్లింది ఆంధ్రజాతి. ఆంధ్రుల ప్రాభవం, ఆంధ్రుల తేజస్సు, ఆంధ్రుల పరిధవం దేశదేశాలలో వ్యాప్తి కొచ్చింది. అట్టి ఆంధ్ర జాతి, ఆంధ్ర దేశం....ఆంధ్రప్రదేశ్ పేరును మార్చడంలో ఏమాత్రం లేదు.

—జి. వెంకటరామారావు

వారఫలం

6-6-82 ఆదివారం మొదలు 19-6-82 శనివారంవరకు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా) [illegible] హాంగులున్నా, వ్యాపారం బాగా [illegible], ధనాదాయంతో తోపం [illegible], అప్పులు క్రమక్రమాన [illegible] గుతున్నా, ఏలో రంగాన కొరత [illegible] తుంది. రాజకీయ వాదులకు [illegible] ఇనులు నెరవేరగలవారం. [illegible] తా. న యత్న కార్యసిద్ధిగలదని [illegible] తాము.

సింహం

(మఖ, పూ. ఫ, ఉ. ఫ 1 పా) పూర్వక కాలం వ్యయమయ్యే పరిస్థితులు ఏర్పడనున్నవి. నాల్గు విధాలా చిక్కిన అవకాశాలు జారిపోకుండా చూసుకోండి. అధికంగా ప్రయాణం చేయవలసిన అవకాశాలు కొందరకు చెప్ప [illegible]న్నది. 18 తా.న మీ ప్రయత్నాలు నిరాఘాటంగా సాగిపోగలవు.

వృషభం

(కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1, 2పా) [illegible] రెండువైపులు విద్విప్పుంగా [illegible]రనున్నవి. గ్రహించి, [illegible]చితం సమకూడగలదు. ఆరోగ్య [illegible] ధానీయుక చూసుకోవటం [illegible] నా శ్రేయస్సు. మీ తాతగారికు వస్తువులు [illegible] మతిమరపువలన సంభవం. 16, 17 తా, బంధు మీరు చేసే ప్రయత్నాలలో విజయం, లాభం, సంపాదింపగలరు.

కన్య

(ఉ. ఫ 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2 పా) నూతన విషయాలు, లాభకరమైనవి, అభివృద్ధి నిచ్చునవి తెలిసికోగలరు. కొందరు నూతన వస్తువులను సేకరించగలరు. కొందరకు రాచకార్యాలతో, క్రీడావనిలో పదవకాశాలు లభింపగలవు. 16, 17 తా. లందు, మీ ప్రయత్నాలు ఫలింపగలవు.

మిథునం

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా) అనుకోకుండా లాభం చేకూరగలదనీ, వ్యాపారంలో ప్రగతి సాధింపగలవనీ, బంధు వర్గీయులతో శుభకార్యం నిమిత్తం ఆలోచింపగలరనీ, సంతానమునకు విద్యాభివృద్ధి నిమిత్తం పాటుపడగలరనీ చెప్పదగినవారం. 19 తా. న ధన లబ్ధికి అవకాశమున్నది.

తుల

(చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా) దేవాదాయ, ధర్మాదాయ శాఖలందు కృషి చేయువారికి మేలైనవారం. అధికారులవలన జరుగదగిన పనులుంటే సుకరంగా నెరవేరగలవు. కొందరు వ్యవసాయ మందు కృషిని సాధింపనున్నారు. 16 తా. న భూ సంపాదనాయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష) మీకు వ్యాపారంలో ప్రగతి ఏర్పడగలదు. క్రయ విక్రయాలలో అనుకూలత సాధింపగలరు. ఆరోగ్య లోపం భోజనంపట్ల జాగ్రత్తగా శ్రమించి ధన లబ్ధి పొందగలరు. 16 తా. న ప్రయత్నించిన కార్యం ఫలంకాగలదు.

వృశ్చికం

(విశాఖ 4 పా, అనూ, జ్యేష్ఠ) కొందరు చేపట్టిన కార్యక్రమాన్ని సుకరంగా సాగించి, లాభం సాధింపనున్నారు. అధికారుల ఆదరణకు పాత్రులు కానున్నారు. బంధువుల మూలాన ఒకానొక విషయం సాధింపగలరు. 18, 19 తా. లందు ధన లబ్ధికి అవకాశం గలదు.

ధనుస్సు

(మూల, పూ. షాడ, ఉ. షాడ 1పా) పదిమందితో పేరు తెచ్చికొనే సన్నివేశాలుంటాయి. నాల్గు విధాలా సంపాదనకు మార్గములుంటాయి. అప్పులు రావలసినవి ఉంటే వసూలయ్యే విధానం చిక్కుతుంది. సంఘ కార్యానుకూలతగలవారం. చేతికందవలసిన ద్రవ్యం 17, 18 తా. లందు చిక్కే అవకాశంగలవారం.

మకరం

(ఉ. షాడ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా) గత కొన్ని వారాలకన్నా, ఈ వారం మీకు శ్రమకరంగా ఉన్నా లాభదాయకమే. అనుకూల వార్తలు వినగలుగుతారు. ప్రభుత్వం మూలాన జరుగవలసిన పనులు సులభంగా నెరవేరగలవు. నూతన ప్రయత్నాలు కొందరకు అనుకూలించనున్నవి. 16తా, న యత్న కార్యమందు విజయమున్నది.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా) కళా సాహిత్య రంగాలలో మీ కృషి రాణించి, లాభదాయకం కాగలదు. కొందరకు అనుకోకుండా ధనం లభించే అవకాశమున్నది. కొందరకు విద్యా రంగంలో నూతనావకాశాలు, అనుకొన్న పీఠాలు లభ్యం కాగలవు. 16 తా. న మీ [illegible] రాణింపనున్నది.

మీనం

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి) ఉపకారానికిపోతే అపకారం ఎదురుపడనున్నది. మేలు పొందినవారు తిరిగి చూడని పరిస్థితులను గమనింపగలరు. ఆదాయానికి లోటులేదని గ్రహింపగలరు. క్రీడావనిలో కొందరకు మేలున్నది గ్రహించాలి. 19 తా. మీకు లాభించే మార్గం గల ఒకానొక అవకాశం లభిస్తుంది.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

వైర్‌లెస్, టెలిగ్రాఫీ కనుగొన్న దెవరు?

(8వ పేజీ తరువాయి)

మత్తుపదార్థం ఎక్కించాడు. దాని నాడీ స్పందనం కూడా ఆగిపోయింది. పిరంజి సహాయంతో మత్తుపదార్థం బయటకు లాగాడు. ఆ మొక్కకు నాడీ స్పందనం ప్రారంభమయింది.

మొక్కలకు వేసవికాలములో నాడీ స్పందన వేగం హెచ్చుగాఉంటుందని, శీతాకాలంలో తక్కువగా ఉంటుందని చెప్పాడు. రాత్రి పన్నెండుగంటలకు మొక్కలు నిద్రించడం ప్రారంభించి ఉదయం ఎనిమిదిగంటలకు మేల్కొంటాయని చెప్పాడు, రాయల్ సొసైటీ సభ్యులు బోసును విమర్శించారు. ఫిజిక్సుమాస్టారుకి బోటనీ(వృక్షశాస్త్రం) గొడవలు ఎందుకు? అని సర్ జాన్ బర్డన్ సెండర్సన్ అనే ప్రముఖశాస్త్రవేత్త విమర్శించాడు.

నిరుత్సాహము చెందని బోసు లండన్‌లోని 'రాయల్ ఇన్‌స్టిట్యూట్'లో తన ఉపన్యాసం ప్రయోగాలు చూపించాడు. అత్యుత్కృష్ట విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసరు 'పైన్సు' అతనిమిత్రులు 'హోరేస్ బ్రాసు' 'హోవెస్'లు బోసు ఉపన్యాసం ప్రయోగాలుచూసి చాలా మెచ్చుకున్నారు. రాయల్ సొసైటీ మీ ప్రయోగాలు గుర్తించకపోయినా మా 'లినియన్' సంస్థ గుర్తించింది అన్నారు.

లినియన్ సంస్థ శాస్త్రవేత్తలందరనూ ఆహ్వానించింది. బోసు మరల ఉపన్యాసాన్నిఇస్తూ ప్రయోగాలను చేసి చూపించాడు. అయితే ఈ ప్రయోగఫలితాలు మరొకశాస్త్రవేత్త కనుగొన్నట్లు ఒక శాస్త్రీయసంస్థ ప్రకటించినట్లుతెలిసింది రాయల్ సొసైటీలో తన ప్రయోగాలు చూసినవ్యక్తి ఆ ప్రయోగఫలితాలు తనపేరన ప్రచురించినట్లు తెలుసుకున్నాడు బోస్. న్యాయవిచారణ కోర్టు ద్వారా జరిపించాడు. ప్రయోగాలకు బోస్ హక్కుదారుడుగా తీర్పుచెప్పింది కోర్టు. రాయల్ సొసైటీ తన తప్పును ఒప్పుకొని బోసు ఫలితాలను ప్రకటించింది.

వింత ఈతచెట్టు

ఫరీద్‌పూర్ అనే ఒక గ్రామంలో ఒకవింత ఈతచెట్టు ఉంది. ఇదినిత్యము వంగి లేచుచూ సాష్టాంగ నమస్కారములు చేస్తోందని బోసుకు తెలిసింది. బెంగాలుగవర్నరు అయిన లార్డు రోనాల్డుషే సమక్షములో ఈ వింత ఈతచెట్టు ప్రవర్తన రహస్యం బోసు చెప్పాడు ఈచెట్టు ప్రవర్తనపై పరిశోధనకు ప్రజలు తమ అభ్యంతరాన్ని తెలిపారు. బోసు నచ్చజెప్పాడు. ఒక దినమంతా చెట్టుప్రవర్తన తిలకిస్తూ కూర్చున్నాడు. వాలిఉన్న చెట్టు మధ్యాహ్నం అయ్యేసరికి క్రమక్రమంగా పైకిలేచి నిల్చుంది. సాయింత్రసమయం అయ్యేసరికి మరల వాలిపోయింది. చెట్టు ఈ విచిత్రప్రవర్తనకు సూర్యుని ఉష్ణమని బోసు కనుగొన్నాడు. ఈవిధమయిన ప్రవర్తన చాలాచెట్లకుఉంటుందని, అయితే కదలిక స్వల్పంగా ఉండడంవల్ల మనము గుర్తించడం సాధ్యం కాదని చెప్పాడు.

బోసు శాస్త్రవేత్త మాత్రమేకాదు వంగజాతిపోరవి. గోఖలే మహాత్మా గాంధీవంటి దేశనాయకులకు చక్కని మిత్రుడు. సాహిత్యంలో రవీంద్రుడు ఇతని ప్రియమిత్రుడు. ప్రపంచ వైజ్ఞానికచరిత్రలో మన భారతదేశానికి విశిష్టమయిన స్థానాన్ని ఏర్పరచాడు మనబోసు.

—సి. వి. సర్వేశ్వరశర్మ



ఆంధ్ర నవిత్ర వారపత్రిక

25-6-'82 సంచిక

కథలు: కోరిక
సార్ యిమ్మీడియెట్లీ
గొలుసు
బోనులోపడ్డ ఎలుక
దేవుడా! చట్టానికి లక్షాలు

సీరియల్సు: ఏడడుగులు
మనసు కథ
కాలం కరిచాక

నటి రాధిక

మామూలు రేటులు అన్నింటితో.

"కయ్యాల అమ్మాయి-కలవారి అబ్బాయి" లో అల్లురామలింగయ్య, మమత.

మన సినిమా విశేషాలు

నూతన్‌ప్రసాద్— 63వ కళ, 64వ కళ

"ఏవండీ మీకో జోక్ చెప్పనా?" అన్నది సువర్చ. నూతన్‌ప్రసాద్ అదిరిపడి "జోకా! పదేళ్ళసంసార జీవితంలో దెబ్బలాడు కున్నామేగానీ, జోక్‌లు ఎప్పుడూ వేసుకోలేదే!" అన్నాడు నూతన్‌ప్రసాద్. "అబ్బ అదికాదండీ మన పక్కింటిమోహన్ వాళ్ళావిడకి చీరకడుతున్నాడు" అన్నది సువర్చ రహస్యం చెబుతున్నట్లు. "వాడి పెళ్ళానికి వాడు చీరకడుతుంటే నీకు జోక్‌లా అనిపించిందా వైపూ" అన్నాడు నూతన్. "అదికాదండి. అతడుకట్టాడు సరే. ఇదెలాకట్టించుకుంది? చదువు రాని వట్టెటూరి బైతుకాబట్టి" అన్నది సువర్చ. "చూడు- ఈ భూమ్మీద 64 కళలున్నాయి. మొగుడు పెళ్ళానికి చీర కట్టడం వీటిలో 63వ కళ. పెళ్ళాం మొగుడికి పాంటుతొడగడంఅనేది 64వ కళ. ఇవన్నీ శృంగారఐటమ్స్. చదువుకూ వీటికీ ఏ కనెక్షనూలేదు." అని కళాతపస్వి‌లా ఫోజుపెట్టి వివరించాడు నూతన్‌ప్రసాద్. "అంతే కాదండి. రోజూ చక్కగా ముస్తాబై ఆయనగారి కోసం గుమ్మంలోనిలబడి ఎదురుచూస్తూ వుంటుంది" "అదృష్టవంతుడు" అన్నాడు నూతన్ వీరసంగా. "ఆ చదువులేని దాన్ని కట్టుకోవడం అదృష్టమా?" "అవిడ చదువుకోలేదు కాబట్టి ఏబ్రాసిలా కాకుండా నీటుగా ముస్తాబై మొగుడుకోసం ఎదురుచూస్తోందే" అన్నాడు నూతన్ పరోక్షంగా తన భార్యను తిడుతూ. "అంటే నేను ఏబ్రాసిలా కనపడుతున్నానా? అసలు ఏమిటీ! మీరు ఆ చదువులేని గాడిదను పొగుడుచేస్తాడు!"

"చూడూ భార్య పనిచేసేప్పుడు దాసిలాగానూ, పడకగదిలో రంభలాగానూ ఉండాలని మన శాస్త్రాలలో రాసి వుంది. అయితే- మనం చదువుకున్న గాడిదలం కదా! అందుకని పడగ్గదిలోకి వచ్చేటప్పుడు దాసిలాగానూ, సినిమాలకెళ్ళేప్పుడు రంభల్లాగానూ తయారవుతాం. అదీకాక వాడి పెళ్ళానికి వాడు చీర కట్టినా తప్పులేదు..." అని వివరించాడు నూతన్‌ప్రసాద్ "ఇల్లంతా సందడి" వర్ణ చిత్రంలో. నిర్మాత: యు.యస్.ఆర్. మోహనరావు. దర్శకత్వం: రేలంగి నరసింహారావు.

శ్రీ సారథీ స్టూడియోస్

పి. సాంబశివరావు దర్శకత్వంలో పి. శశిభూషణ్ నిర్మించే చిత్రంలో చంద్రమోహన్, విజయశాంతి, సత్యనారాయణ, గుమ్మడి, నిర్మల పి. ఆర్. వరలక్ష్మి వగైరా నటిస్తారు. జూన్ 11న తొలిగీతం రికార్డు చేయబడుతుంది. మాటలు: డి. వి. నరసరాజు, సంగీతం: కె. వి. మహాదేవన్, గీతాలు: ఆత్రేయ. ఛాయ: బాబా అజ్మీ. జూలై 10 నుంచి 20 వరకు రాజమండ్రి దగ్గర లక్కవరంలో మొదటి షెడ్యూల్, ఆగస్టు 5 నుంచి 25 వరకు జరిగే రెండవ షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది. సెప్టెంబర్ విడుదల.

కలలురనే కళ్ళు

బాలు కథ, చిత్రానువాదం, దర్శకత్వం సమకూరుస్తున్న శ్రీ అన్నపూర్ణ మూవీస్‌వారి "కలలురనే కళ్ళు" చిత్రం యిటీవల ప్రారంభమయింది. నూతన్ ప్రసాద్ రాలి క్లాప్‌కొట్టాడు. రమాప్రభ కెమెరా స్విచ్ ఆన్‌చేసింది. చంద్రమోహన్, ప్రతాప్ పోతన్, నూతన్ ప్రసాద్, ప్రసాద్‌బాబు, హరిబాబు సాక్షిరంగారావు, ముచ్చెర్ల అరుణ, మేనక, రమాప్రభ తదితరులు యీ చిత్రంలో నటిస్తున్నారు. నిర్మాత - సి. నారాయణరెడ్డి, గోపి. ఛాయ: సత్తిబాబు. శిల్పం: జోగారావు. కూర్పు: హర్షాల్. సహకార దర్శకత్వం: గాదిరాజు కేశవరావు, సి. ఎస్. శ్రీనివాసరావు, ఎ. సుధాకర్.

చార్ లోకి తాగుబోతు భామవద్దకు తిరుగుబోతు

గిరిలో పచ్చి గిరిలుపులు చేశాడు. అది చూచి శారద చిత్తరపోయింది. "ఎందుకు వచ్చారు?" అని ధైర్యంగా ప్రశ్నించింది. "అదేం ప్రశ్న? చార్ లోకి వ్రాగుదోరు, భామ దగ్గరకు తిరుగుదోరు ఎందుకు వస్తారో నేనూ అందుకే వచ్చాను" అన్నాడు గిరి నవ్వుతూ. గిరి కళ్ళల్లో మత్తుదనం పొంగిపోతున్నది. "షటప్" అరిచింది శారద బిగ్గరగా. కొంచెం తమాయించుకుని "రాత్రివేళ ఒంటరిగా వున్న ఆడపిల్లను ఇంటికి వచ్చి అల్లరిపెట్టడం మర్యాదస్తుల లక్షణం కాదు." అన్నది శారద మందలింపుగా. ప్రసన్న పిక్చర్స్ వారి "ప్రతిజ్ఞ" చిత్రంలోనిది ఈ సన్నివేశం. మోహన్‌బాబు, గిరిబాబు, రూప. కవిత, అరుణ. పుష్పలత, కృష్ణవేణి తదితరులు నటిస్తున్న యీ చిత్రం సమర్పణ: నటుడు మోహన్‌బాబు. దర్శకత్వం: దోయిన సుబ్బారావు. కథ-స్క్రీన్‌ప్లే-సుందర్. మాటలు: సత్యానంద్. పాటలు: ఆత్రేయ. సంగీతం: సత్యం. ఛాయ: పుష్పాల గోపీకృష్ణ.

సారథీ స్టూడియోస్ చిత్రం

శ్రీ సారథీ స్టూడియోస్ 15వ చిత్రానికి భాగ్యరాజా కథను ఎంచుకున్నారు, తెలుగు వాతావరణానికనుగుణంగా తన కథకూ, స్క్రీన్‌ప్లేలోనూ భాగ్యరాజా మార్పులు చేస్తున్నారు. ఆ పని పూర్తయిన తర్వాత పాటల రికార్డింగ్ ప్రారంభిస్తారు. నిర్మాత: శ్రీ పి. శశిభూషణ్. దర్శకత్వం: శ్రీ పి. సాంబశివరావు. చంద్రమోహన్, విజయశాంతి, సత్యనారాయణ, గుమ్మడి, నిర్మల, పి.ఆర్. వరలక్ష్మి తదితరులు యీ చిత్రంలో నటిస్తారు. పాటలు: ఆత్రేయ. సంగీతం: కె. వి. మహాదేవన్. సంభాషణలు: డి. వి. నరసరాజు కెమెరా: బాబా అజ్మీ. నేటి సమాజంలో ధనికుడయినా, పేదవాడయినా ఆడపిల్ల తండ్రి అయితే సరి వరకట్నం సమస్యయేదో ఒక స్థాయిలో అతన్ని బాధిస్తుంది. ఆ సమస్యను వినోదాత్మకంగా సెంటిమెంటును జోడించి యీ చిత్రం కథను రూపొందించారట.

ఇన్‌స్పెక్టర్ జగన్

శ్రీ పద్మప్రియ ఆర్ట్స్‌వారి వర్ణ చిత్రం "ఇన్‌స్పెక్టర్ జగన్" విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ చిత్రాన్ని త్వరలో విడుదలచేసే యత్నాలు జరుగుతున్నాయని నిర్వాహకుడు శ్రీ బి. శేఖర్‌బాబు చెప్పాడు. రంగనాథ్, సత్యేంద్రకుమార్, ప్రసాద్‌బాబు, వంకాయల, హేమసుందర్, పద్మనాభం. సిలోన్ మనోహర్, కవిత, జి. రాజ్యలక్ష్మి, రమాప్రభ, రజని, జ్యోతిలక్ష్మి, దెజవాడ చంద్రకళ, తదితరులు ఈ చిత్రంలో నటించారు. సంగీతం: జి. కె. వెంకటేష్. ఛాయ: కులశేఖర్. దర్శకత్వం: ఇ. ప్రభాకరరెడ్డి. కథ-నిర్మాణత: శేఖర్‌బాబు. నిర్మాతలు: ఎమ్. నాగేశ్వరరావు, డాక్టర్ వేగి నాగేశ్వరరావు.

దేవత

సురేష్ ప్రొడక్షన్స్ నూతన చిత్రం "దేవత" బొల్‌డోర్ షూటింగ్ ఇటీవల ప్రారంభమయి అక్కాచెల్లెళ్ళపురి మధ్య జరిగిన ఈ కథను సత్యానంద్ రూపొందించారు. శోభన్‌బాబు శ్రీదేవి, జయప్రద, మోహన్‌బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రం దర్శకత్వం వహిస్తున్న రాఘవేంద్రరావు పాటల చిత్రీకరణలో వైవిధ్యం చూపిస్తారు. చెయ్యి ఇత్తడి బింబెలో అయిదున్నర నిముషాల పాటుండే యుగళ గీతాన్ని శ్రీదేవి శోభన్‌బాబులపై చిత్రీకరించారు. సంగీతం- చక్రవర్తి. ఛాయ-ప్రకాష్. ఆంధ్రాలో సవయుగ ద్వారా యీ చిత్రం విడుదల వుతుంది.

అన్నపూర్ణ స్టూడియోస్ కొత్త చిత్రం

అన్నపూర్ణ స్టూడియోస్‌వారి నూతన చిత్రం షూటింగ్ జులై మొదటి వారంలో ప్రారంభమవుతుంది. ప్రస్తుతం రచన పని జరుగుతున్నది.

"టింగురంగడు"లో గీత.

"గ్రామకక్షలు"లో శ్రీప్రియ

యీ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం-దాసరి నారాయణరావు.

లోగడ విశ్వరూపం చిత్రం నిర్మించిన భవానీప్రసాద్ నిర్మాత. అంతా కొత్త నటీనటులతో దాసరి నారాయణరావు మరొకచిత్రం నిర్మించనున్నారు. నటీనటుల ఎన్నికకోసం దాసరి నారాయణరావు ఇంట్లో ఇంటర్‌వ్యూలు జరిగాయి. ఎన్నికయిన వారితో హైదరాబాద్‌లో యీ చిత్రం షూటింగ్ ప్రారంభమయింది.

—వి. ఎస్. అవధాని



"ప్రతిజ్ఞ"లో మోహన్‌బాబు, కవిత.

మద్రాస్ సినీ డైరీ

శ్రీ విజయకృష్ణా మూవీస్

విజయనిర్మల స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎస్. రమానంద్ నిర్మించే "ప్రేమ సంకెళ్ళు" చిత్రం షూటింగ్ పూర్తయింది. నరేష్‌కుమార్, శ్యామల, జగ్గయ్య సత్యనారాయణ, గిరిబాబు, త్యాగరాజు, మాడా, మంజుల, శుభ, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. మాటలు: ఆత్రేయ. గీతాలు: వేటూరి. సంగీతం: రమేష్‌నాయుడు. ఛాయ: పుష్పాల గోపీకృష్ణ. శిల్పం: తోట తరణి. నిర్వహణ: ఎస్. రవికుమార్. సహ నిర్మాత: ఎస్. రఘునాథ్.

మాదాల రంగారావు చిత్రాలు

జూన్ మొదటివారం నుంచి మన రాష్ట్రంలో ఒకే షెడ్యూల్లో చిత్రీకరణ ముగిసే నవతరం పిక్చర్స్ "ప్రజాశక్తి" చిత్రానికి మాదాల రంగారావు కథ. స్క్రీన్‌ప్లేరాసి, నిర్మాణ సారథ్యంతో పాటు ప్రధాన పాత్ర ధరిస్తారు. దేవుడి పేరిట అనాది నుంచి నిరాటంకంగా సాగుతున్న దోపిడీకి అనకట్ట వేయాలని ఉద్బోధించే ఈ చిత్రానికి మాటలు: ఎం. జి. రామారావు. సంగీతం: చక్రవర్తి. ఛాయ: ఆర్. రామారావు. శిల్పం: కుమార్. కూర్పు: హనుమంతరావు. సహకార దర్శకత్వం: టి. కృష్ణ, గోగినేని నరసింహారావు. ప్రస్తుత సెన్సార్ బోర్డు సభ్యుడు కొమ్మినేని కృష్ణమూర్తి ఈ చిత్రానికి దర్శకుడు.

అక్టోబరు నుంచి వీరమ్ మస్తాన్‌రావు దర్శకత్వంలో నిర్మాత వజ్జె సుబ్బారావు ప్రారంభించే రెడ్‌రోజ్ మూవీస్‌వారి చిత్రానికి కూడా మాదాల రంగారావు నిర్మాణ సారథి, ప్రధాన పాత్రధారి. సంగీతం: చక్రవర్తి.

దేశీ ఫిలిమ్స్

జూన్ చివరివారం నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ మొదలయ్యే "కొండంత వెలుగు" చిత్రంలో నాయికా నాయకులుగా కొత్తవారు పరిచయం చేయబడతారు. నూతన్ ప్రసాద్, భానుప్రకాష్, శశాంక. కారకాల ఇతర ముఖ్యభూమికలు పోషిస్తారు. మాటలు: డి. ప్రభాకర్. నిర్మాత: బి. రాజేశ్వర్. కథ. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీరంగం శ్రీధర్.

రామ్‌ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

కృష్ణ, శ్రీదేవి, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య ప్రభృతులు

ప్రేమసంకెళ్ళలో నరేష్‌కుమార్

నటించే చిత్రానికి మే 31న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది. సంగీతం: చక్రవర్తి. సమర్పణ నందిగం దేవీవరప్రసాద్. నిర్మాత: ఎన్. రామలింగేశ్వరరావు. స్క్రీన్‌ప్లే దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి. జూలై 10న షూటింగ్ మొదలవుతుంది.

ప్రసూనా ఆర్ పిక్చర్స్

కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎం. వి. కృష్ణారావు నిర్మించే "కాలం మారింది-మనుషులే మారాలి" చిత్రంలో కృష్ణ, జయప్రద, రావుగోపాలరావు అదిగాగల వారుంటారు. రచన: డి. వి. నరసరాజు. సెప్టెంబర్, నవంబర్ నెలల మధ్య చిత్రీకరణ పూర్తవుతుంది.

నమ సే మూవీస్

కర్నూలు వాస్తవ్యులు ఎం. అహ్మద్ బషీర్ బాస్ నిర్మించే "సటన" చిత్రం త్వరలో విడుదలవబోతోంది. భువన, నాగేంద్ర శ్రీపళ్ళి, శిలీష, ఎం. ప్రసాద్, అచంట వెంకటరత్నం, టి. ఎల్. ప్రసాద్. విశ్వనాథ్. సిద్దేష్. గురుస్వామి పాల్గొన్నారు. కథ: జరీష్ ఎ. కె., మాటలు: అర్కశ్రీ. సంగీతం, జె. పురుషోత్తం. ఛాయ: ఆర్. రామారావు. శిల్పం: బాబ్జీ కూర్పు: అంకిరెడ్డి. నృత్యాలు: కృష్ణకుమార్ దార్వాడ్, నిర్వహణ జక్కుల పురుషోత్తం. దర్శకత్వం: గురుదేవ్.

రామకృష్ణా సినీ స్టూడియోస్

సంచలనమూరి బాలకృష్ణ సరసన నూతన నటి శశారంజని నాయికగా ఎన్. టి. ఆర్. ప్రధానపాత్ర ధరిస్తూ నిర్మించే "సింహం సవ్వింది" చిత్రం మూడవ షెడ్యూల్ పూర్తయింది. నూతన్‌ప్రసాద్, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య మమత ఇతర పాత్రధారులు. మాటలు: పరుచూరి సోదరులు. గీతాలు: సి. నారాయణరెడ్డి, సంగీతం: చక్రవర్తి. ఛాయ: మోహన్ కృష్ణ. దర్శకత్వం: డి. యోగానంద్.

— జి. వి. జి.



"మహాప్రస్థానం"లో గిరిబాబు, మాదాల రంగారావు.

ప్రేక్షకుల తీర్పు

ఊరి కొక్కడు

"ఊరికొక్కడు" చిత్రం కథలో కొత్తదనం ఉంది. కష్టపడి పని చేసే రైతుగా రజనీకాంత్ తన పాత్రకు న్యాయం చేకూర్చారు. రతి, సుహాసినులు పోటీపడి నటించారు. పాటలు ఫరవాలేదు. అళగురాజా సంగీతం చిత్రానికి నిండుదనాన్నిచ్చింది.

బి. వి. యస్. యూనివర్సిటీ (రాజమండ్రి)

* *

"ఊరికొక్కడు" చిత్రం [illegible] జీవితాన్ని అద్దంలా చూపించింది. నిత్యజీవితంలో [illegible] సంఘటనలు చక్కగా చిత్రీకరించబడినాయి. రజనీకాంత్ తన పాత్రకు న్యాయం చేశారు. రతి, సుహాసినులు పోటీపడి నటించారు. పాటలు ఫరవాలేదు. అళగురాజా సంగీతం చిత్రానికి నిండుదనాన్నిచ్చింది.

బి. వి. యస్. యూనివర్సిటీ (రాజమండ్రి)

* *

"ప్రేక్షకులతీర్పు" శీర్షికకు: ఈ వారంలో విడుదలయిన సినిమాలగురించి ప్రజాభిప్రాయం తెలుపుతూ ప్రజానీకం. [illegible] వారికి 15రోజులు జంధ్యాల పదిసంవత్సరాల క్రితం విడుదలయింది. సంపాదకునికే తమ స్వీకరణం. ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

(సం.)

రత్నం కూర్చిన జోడో ఫైట్స్, అదీ స్టంట్ హీరోలు జయశంకర్, రజనీకాంత్ లలో చిత్రీకరించి, ప్రేక్షకులచేతి గ్రాంతులు చేసిన గొప్పతనం దర్శకులు ఎస్.వి. ముత్తురామన్‌కే దక్కింది.

కే పూడి క్రిజన్‌సన్, (గుజ్జలపాలెం)

సంస్మరణ

23-5-82న హైదరాబాదులో అకాల మరణంపాలై మహాప్రస్థానంలో విలీనమైన

జంపాల కోటేశ్వరరావు

ఆత్మ శాంతికై మా అశ్రు తర్పణం.

ఇట్లు: శ్రీ లాహార్స్ విద్యా సంస్థల ప్రిన్సిపల్: టి. భాస్కరింగారెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు బంధుమిత్రులు.

23-6-82న మా కళాశాలలో జరుగు సంస్మరణ సభలో పిల్లలు పాల్గొన వ్రార్థన.

రావూస్ క్లినిక్, టి. బి. రోడ్. తెనాలి.

ఓపి హాము వాయిదా వేయనవసరం లేదు.

హస్తప్రయోగం, అంగం చిన్నదగుట, నరముల బలహీనత లుక్కనష్టము, శీఘ్రస్కలనము, సంఖ్యా వ్యాధులకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స. పోస్టు ద్వారా చికిత్స గలదు. ఆయుర్వేద ఇంజక్షన్ ప్రత్యేకం. స్వయముగా పరీక్షించి సలహాలు, మందులు ఇవ్వబడును. క్యాంపులు లేవు.

డా॥ పి. వి. కె రావ్ B. A. సెక్స్ స్పెషలిస్ట్

వైద్య విద్వాన్, వైద్యాచార్య, పోస్ట్: 700 అండ్ 1010.

TAMILNADU RAFFLE
73rd DRAW RESULTS
Place: Rajaji Hall, Madras-600 002
Date: 10.6.82

IY సీరీస్ IZ సీరీస్

ఒక మొదటి బహుమతి రు. 1,00,000

360906 సౌత్ ఆర్కాటు 658208 రామనాథపురం

రెండు కన్సోలేషన్ బహుమతులు రు. 2,000 వంతున

360905 360907 658207 658209

రెండు రెండవ బహుమతులు రు. 10000 వంతున

522217 మదురై 033662 నార్త్ ఆర్కాటు
948953 తంజావూరు 852449 రామనాథపురం

నాలుగు కన్సోలేషన్ బహుమతులు రు. 1,000 వంతున

522216 948952 033661 852448
522218 948954 033663 852450

మూడు మూడవ బహుమతులు రు. 5,000 వంతున

052671 287727 656943 401796 860459 896599

ఆరు కన్సోలేషన్ బహుమతులు రు. 200 వంతున

052670 287728 401795 860460
052672 656942 401797 896598
287726 656944 860458 896600

నలభయి ఐదు నాల్గవ బహుమతులు రు. 1,000 వంతున (అన్ని సీరీస్‌లకు కలిపి)

021708 301230 630771 021708 301230 630771
073485 328125 652408 073485 328125 652408
090966 359698 663477 090966 359698 663477
123794 380716 744092 123794 380716 744092
147580 384130 744648 147580 384130 744648
148980 427831 747901 148980 427831 747901
151607 445314 755829 151607 445314 755829
169560 448518 767585 169560 448518 767585
174409 459351 784331 174409 459351 784331
181665 486896 800504 181665 486896 800504
220791 514815 826490 220791 514815 826490
245051 525381 851467 245051 525381 851467
263684 551368 899029 263684 551368 899029
263867 565613 928368 263867 565613 928368
290780 609026 957436 290780 609026 957436

ఐదు వందల ఐదవ బహుమతులు రు. 100 వంతున ఈ దిగువ నాలుగు అంకెలతో అంతమగు అన్ని నెంబర్లకు (అన్నింటికి కలిపి)

0804 4930 5116 0804 4930 5116
3875 5697 3875 5697

ఒక వెయ్యి ఆరవ బహుమతులు రు 50 వంతున ఈ దిగువ మూడు అంకెలతో అంతమగు అన్ని నెంబర్లకు (అన్నింటికి కలిపి)

806 806

పదిహేను ఏడవ బహుమతులు రు. 10 వంతున ఈ దిగువ రెండు అంకెలతో అంతమగు అన్ని నెంబర్లకు (అన్నింటిని కలిపి)

20 20

గమనిక:—వార్తాపత్రికలలో డ్రా ఫలితాల ప్రకటనలో అచ్చుతప్పులకు మా డైరెక్టరేట్ బాధ్యత వహించదు. బహుమతి లభించిన నెంబర్లు తమిళనాడు ప్రభుత్వ గజిట్‌లో ప్రకటించబడినవి సినిమా నేల్ ఆఫీసర్, గవర్నమెంటు పబ్లిక్షేషన్ డిపో, మద్రాసు—600002 వారి నుంచి ఖరీదుకై పొందవచ్చును.

క్లెయిముల స్వీకరణకు ఆఖరు తేది
ప్రధాన డ్రా మెజారిలో 7—9—82
తమిళనాడు రాఫిల్ డైరెక్టరేట్ మద్రాసు—2 వంతు 6—12—82

తర్వాతి 10రోజుల డ్రా (74వది) 20—6—82
JA & JB సీరీస్ 10.6.82న విడుదలైనవి. త్వరితంగా అమ్మబడుచున్నవి, మీటిక్కెట్లకై త్వరపడండి.

75వ డ్రా తేది 30.6.82
సీరీస్ JC&JD
విడుదల తేది 19—6—82
గుర్తించుకొనండి.

ప్రతి డ్రాలో 2మొదటిబహుమతులు రు 1 లక్ష వంతున. 4 రెండవ బహుమతులు రు. 1000వంతున 23126 బహుమతులలో రు. 778400లు.
మీ టిక్కెట్లు కొనిబహుమతులుగెలవండి.

తర్వాతి బంపర్ డ్రా: 30.7.82
1స్పెషల్ బహుమతి రు.100000
3 స్పెషల్2వ బహుమతులు1లక్ష వంతున. 46272 బహుమతులు 31 లక్షల విలువ.
ఈ డ్రాలోని 4 సీరీస్‌లలో
JI, JJ, JK మూడు సీరీస్ టిక్కెట్లు 18.6.82 తేదీన విడుదల అగును.
దయచేసి గమనించండి:
మీ బహుమతి మొత్తం నుంచి ఆదాయపుపన్ను తప్ప మరి యేయితర తగ్గింపులు చేయనిలాటరీ తమిళనాడు మాత్రమే అని గమనించగలరు.

DIRECTOR OF TAMILNADU RAFFLE
Government Estate, Madras-600002